

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 24- 06 - 2025

4 పేజీలు




# 94.44 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్ట్ అభివృద్ధి

### ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ

### జూన్ 26న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

### -మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, కేంద్రం ద్వారా రాష్ట్ర పర్యాటకానికి వచ్చిన నిధులు, యోగాంధ్ర-2025 విజయం, తమిళనాడు మురగన్ సదస్సు, తాజా రాజకీయ అంశాలు, సినిమా పాలసీ తదితర అంశాలపై కూలంకషంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో కేంద్రం ద్వారా దాదాపు రూ.375 కోట్ల విలువైన పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు పట్టుదల, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీల సంపూర్ణ సాయంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు సాకారమయిందన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. తద్వారా ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని, తద్వారా 8వేల మందికి పైగా ఉపాధి కలిగి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టర్ దృష్టికి మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్ల సమస్యలు



**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, కమిషనర్(%ఖీూజ%) పి.ప్రశాంతికి యూనియన్ సభ్యులు విన్నవించారు. ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. వర్కర్లకు జీతం పెంపుతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఆప్కాస్ లో ప్రభుత్వ ఉద్యోగి అని చూపడం ద్వారా ప్రస్తుతం వారికి ఏ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామని తెలియజేశారు.

# పాలకొల్లు టూ అంతరిక్షం

### ప్రయాణానికి సిద్ధం కాబోతున్న జాహ్నవి



**పాలకొల్లు, జూన్ 23,మనం ప్రతినిధి** : పాలకొల్లులో ఓ సాధారణ మధ్యతరగతి లో పుట్టిన దంగేటి జాహ్నవి చిన్నతనంలో తన అమ్మమ్మ చెప్పిన చందమామ కథలు వినే వాటినే తన ఆశయంగా మార్చుకుని అంతరిక్షంలోకి వెళ్ళేలా కష్టపడింది. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామం మాంటిస్సోరిస్ స్కూల్ లో చదువుకున్న ఈ అమ్మాయి, కళాశాలకు వెళ్లిన తరువాత కూడా మాంటిస్సోరిస్ యాజమాన్యం తో, సంస్థ చైర్మన్ డా బాబ్జి తోను తన ఆలోచనలు పంచుకునేది. మొట్టమొదటి ఆర్థిక సహాయం తాను చదువుకున్న పాఠశాల ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ నుండి అందుకుని తన అడుగులు అమెరికాలో ఉన్న నాసా వైపు వేసింది.భారత దేశం నుండి నాసాకు ఎంపికయిన మొట్టమొదటి అమ్మాయిగా గుర్తిపు తో పాటు, పిన్న వయస్సులోనే పైలెట్ ట్రైనింగ్ పూర్తి చేసింది. ఇప్పుడు మరో గొప్ప అవకాశం జాహ్ణవి ని వెతుక్కుంటూ వచ్చింది.2029లో అంతరిక్షంలోకి వెళ్లబోతున్న టీంలో దంగేటి జాహ్ణవి ఎంపిక అయ్యింది.2027 నుండే ఈ అంతరిక్ష ప్రయాణ సన్నాహాలు మొదలవుతాయి.

# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేయాలి





**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ లో తిరుపతి రావు వంటి వారిని చూసి ప్రేరణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా బి. సౌభాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జీజీహెచ్ కార్యాలయంలో తిరుపతి రావు ను ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఒక యూనిట్ రక్తదానంతో మరో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చు , రక్త దానం పై ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె కోరారు. ప్రభుత్వ వైద్య కళాశాల లోని వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల నందు విధులు నిర్వహిస్తున్న జి.తిరుపతి రావు ఇంతవరకు 25 సార్లు రక్తదానం చేసి యువతకు , సహా ఉద్యోగులకి ఆదర్శంగా నిలిచారన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో కరోనా సమయంలో స్వచ్ఛంద సేవలు అందించినందుకు మరియు రక్తదానం చేయడమే కాక అనేకమందిని ప్రోత్సహించి నందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల విజయవాడ లో రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అత్యధిక మంది నీ రక్తదానం చేసినందుకు తిరుపతి రావు అభినందిస్తూ 2022 సంవత్సరం కు చెందిన ప్రశంసాపత్రము అందచేశారు.

# కర్కశపు తండ్రిని కటకటాలు పాలు చేసిన పోలీసులు







**మైలవరం జూన్ 23 మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఇటీవల ఇద్దరు చిన్నారులను కర్కశంగా కన్న తండ్రి హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖ రాసి కనబడకుండా పోవడం కలకలం రేపింది. ఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ లెటర్ ఆధారంగా హత్యకు గురైన చిన్నారులు కన్న తండ్రి హతమార్చాడని అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకుంటారని ఆ లేఖలో ఉండటంతో పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం ఫెర్రీ తదితర నది పరివాహక ప్రాంతాల్లో గాలించారు. ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి చివరకు హంతకుడిని పట్టుకున్నారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం:**

ఈనెల 12వ తేదీన స్థానికులు సమాచారంతో మైలవరంలోని స్థానిక మారుతి నగర్ లో ఓ రేకుల షెడ్డు నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ ఇంటి తలుపులు తెరిచి చూడగా ఇద్దరు చిన్నారులు విగత జీవులుగా పడి ఉన్నారు. పోలీసులు తెలిపిన దాని ప్రకారం ఆ చిన్నారులు వేములవాడ హిరణ్య12, వేములవాడ సాయి 9, ఆర్థిక సమస్యలతో మరియు భార్యపై అనుమానంతో చిన్నారులను కన్న తండ్రి హత్య చేశాడు. అని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. నిందితుడు రవిశంకర్ ఆయన భార్య , వేములవాడ చంద్రిక గత కొంతకాలంగా విడివిడిగా ఉంటున్నారు. ఆమె ఉపాధి నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు వెళ్లింది. భార్య భర్తల మధ్య చాలా రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. నిందితుడు రవిశంకర్ కు భార్యపై అనుమానం ఉండటంతో ఆ పిల్లలు తనకే పుట్టారా అని పలుమార్లు బార్యను ప్రశ్నించడం, అనుమానంగా చూడటం లాంటివి చేసేవాడని పోలీసులు విచారణలో తేలింది అన్నారు. ముందుగా చిన్నారి సాయిను ఓ చీర సహాయంతో ఉరివేసి. అనంతరం హిరణ్యను దిండుతో ముఖంపై అదిమీ ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశాడు. పోలీసులను తప్పుదారి పట్టించేందుకు ఇబ్రహీంపట్నం ఫెర్రీలో సిమ్ కార్డ్ వదిలి వైజాగ్ లో నిందితుడు ఉన్నట్టు పేర్కొన్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నారు. కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

# అధిక ఫీజులు నియంత్రించాలి

**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 23 (మనం న్యూస్) :** జూన్ 23 భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూళ్ల నియంత్రించాలి మరియు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థల నందు పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫాంలు అమ్మరాదని కోరుతూ స్పందన కార్యక్రమంలో ఆర్డీవో అధికారి ఎంవి రమణ కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కె మాబు సుభాని మాట్లాడుతూ స్థానిక జంగారెడ్డిగూడెం పట్టణంలో విద్యా వికాస్ విద్యాసంస్థల లో తన కుమార్తె ఐదవ తరగతి చదువుతుందని ఈ విద్యా సంవత్సరం పాఠ్య పుస్తకాలకు గాను 7000 రూపాయలు వసూలు చేశారని అందులో కొన్ని టెక్స్ట్ బుక్కులు కొన్ని నోట్స్ పుస్తకాలు ఇచ్చి ఉన్నారు కానీ అందులో నోట్స్ పుస్తకాలు పైన ఏ విధమైన ధర ముద్రించలేదని ఒక్క టెక్స్ట్ పుస్తకాలు పైన మాత్రమే ఎంఆర్పి ధరలు ఉన్నాయని కానీ మొత్తంగా పుస్తకాలకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఎంఈఓ గారు వెంటనే స్పందించి అన్ని




ప్రైవేటు విద్యాసంస్థలతో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక ఫీజులు వసూళ్లు మరియు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు విద్యాసంస్థల నందు అమ్మకం పైన జరుగుతున్న వ్యాపార దందాను అరికట్టాలని లేనియెడల జంగారెడ్డిగూడెం ప్రైవేటు విద్యాసంస్థల్లోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మరియు ప్రజా సంఘాల వారిని ఐక్యం చేసుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు పట్టణ పౌర సమైక్య టౌన్ నాయకులు వంగ గోపి మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల నందు అధిక ఫీజులు వసూళ్ల మరియు పుస్తకాలు యూనిఫామ్ లు విద్యాసంస్థల్లోనే అమ్మి సామాన్య కూలీలుగా పని చేసుకుంటూ తమ బిడ్డలకు మంచి విద్యను అందించి మంచి భవిష్యత్తులో ఉంచాలనే తపనతో తల్లిదండ్రులు కష్టపడి ప్రైవేట్ విద్యాసంస్థల నందు చదివిస్తూ ఉంటే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క కష్టార్జితంతో వచ్చిన సొమ్మును అన్యాయంగా రెట్టింపు సొమ్ము వసూళ్లతో దోచుకుంటున్నారని దీనిపైన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ టౌన్ నాయకులు మునపర్తి ప్రసాద్ మానుకొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల కళ్ళల్లో కనిపించే ఆనందమే నిజమైన సంతృప్తి నిస్తుంది

### మంత్రిగా కంటే ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందించే సేవలతోనే సేద తీరుతా

### మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు, జూన్ 23,మనం ప్రతినిధి :** స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజలకు అందించే సేవల వల్ల వారి కళ్ళల్లో కనిపించే ఆనందమే నిజమైన సంతృప్తిని ఇస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం రాత్రి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ పూర్వ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల హాజరై మాట్లాడారు. పాలకొల్లు మానవతా అందిస్తున్న సేవలు నిరూపమానమని పేర్కొన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ద్వారా అందించే సేవలతో తాను ఈ ఎంతో రీఛార్జి అవుతానని తెలిపారు. మానవతా సంస్థ కైలాస రథం, అంబులెన్స్, ఆక్సిన్ మిషన్ల భద్రపరుచుకునేందుకు స్థలం కేటాయించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన బొక్కారమాకాంతం , కార్యదర్శి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, కోశాధికారి వారధి రమణ రావు, సహాయ కార్యదర్శి ఇంటి శ్రీరామ్ గోపాల్, ఉపాధ్యక్షుడు ధనాని సూర్య ప్రకాష్, కార్యవర్గ సభ్యులు పీర్










సాహెబ్, యాతం రమేష్, మాజేటి సూర్యనారాయణ, సోమంచి శ్రీనివాస్ శాస్త్రి ల ను మంత్రి నిమ్మల అభినందించారు. మరో ముఖ్య అతిథి, అపోలో హాస్పిటల్స్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పివి నరేష్ కుమార్ మాట్లాడుతూ గుండె సంబంధ వ్యాధుల పట్ల ప్రజల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాల ద్వారా చైతన్యం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇదే సభలో డాక్టర్ నరేష్ కుమార్ ను మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.సభకు అధ్యక్ష త వహించిన ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మానవత సమస్త కు చెందిన వాహనాలు భద్రపరుచుకునేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సంస్థ అందిస్తున్న సేవలను వివరించారు. సంస్థ కు విరాళాలు అందించిన వారికి జ్ఞాపికలను అందజేశారు. సభలో కెవి కృష్ణ వర్మ, దేవినేని భాస్కరరావు, కే సూర్యనారాయణ, రామిశెట్టి గంగాధర్ రావు, పి సాంబశివరావు, జి రమణ శంకర్, ఎస్ ఎన్ మూర్తి, కొమ్ముల మురళీకృష్ణ, జక్కంపూడి కుమార్, పిఎస్ ప్రతాప్ రాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మానవతా డైరెక్టర్ బోర్డు కన్వీనర్ ముత్యాల రామారావు సభకు స్వాగతం పలికారు.

# వాడపల్లిలో ఘనంగా బలిదాన్ దివాస్

### డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి నాయకుల నివాళులు

**ఆత్రేయపురం, జూన్ 23 మనం న్యూస్ :** ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామంలో సోమవారం బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు సారథ్యంలో, బూత్ అధ్యక్షుడు పడాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయ వాదంతో కూడిన భావజాలానికి మార్గదర్శకుడు శ్యామప్రసాద్ ముఖర్జీ, ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిసాన్ నహీ చలేగా అనే నినాదంతో దేశ ఏకత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు ఆయన అని పేర్కొన్నారు.



హైందవ సంస్కృతి వికాసమే తన జీవన లక్ష్యంగా భావించిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరరావు, కిసాన్ మోర్చా జోనల్ ఇన్ఛార్జ్ చేకూరి రమేష్ వర్మ, ముదునూరి వెంకట సూర్యనారాయణ రాజు, సాధనాల సూర్యనారాయణ, పడాల లక్ష్మిగణపతి, అల్లు త్రిమూర్తులు, సాధనాల సుబ్బారావు, యార్లగడ్డ ఆనందరావు, గూడూరి ఆనందరావు తదితర




బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామాల్లో శ్యామప్రసాద్ సేవలు గురించి అవగాహన కల్పిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. శ్రద్ధాంజలి ఘటించేందుకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాశ్మీర్ కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనుడు డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీ

### ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** నేడు డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితంలో జరిగిన కీలక ఘటనలను పార్టీ కార్యకర్తలకు వివరించారు. భారత్ కు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న దేశ వ్యతిరేక విధానాలను నిక్కర్సుగా ఖండించి, దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు మన డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. బిజెపి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ దేశ ప్రయోజనాలను కాపాడడం కోసం భారతీయ జన సంఘ్ పార్టీని స్థాపించి ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జాతీయ జెండాలు, ఇద్దరు ప్రధానమంత్రులు



ఉండకూడదని, దేశం ఐక్యంగా ఉండాలని.. అందుకు ఆర్టికల్ 370 ని రద్దు చేయాలని పోరాటం చేసిన నిస్వార్థ దేశ భక్తుడు డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. అప్పుడు ఉన్న పాలకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ ని జైల్లో పెట్టి జైల్లోనే మరణించేటట్లు చేసిన విధానం ఇప్పుడు ఉన్నటువంటి భారతీయులందరూ తెలుసు కోవాలన్నారు. ఆనాడు డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకున్న ఇప్పటి భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370 ని రద్దు చేయడం జమ్మూ కాశ్మీర్ ని పూర్తి స్థాయిలో భారత్ లో విలీనం చేయడం మనం చూశామని, నేడు డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ ఐక్యత కోసం ప్రాణాలు కోల్పోయిన రోజునీ. ఈరోజుని బలిదాన్ దివస్ గా జరుపుకుంటూ డా" శ్యాం ప్రసాద్ ముఖర్జీని స్మరించుకుంటున్నామని పిక్కి నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, పూర్వ జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, జీ.వి.రత్నారెడ్డి, కురగంటి సతీష్, బత్తిన వీరాంజనేయులు, కాలేపు సత్య సాయి, ఎర్ర నాగదేవి, నందివాడ సత్యనారాయణ, పాతూరి రవిశంకర్, పోణంగి పవన్, తగరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పుష్కరఘాట్ పరిశుభ్రత




**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** రాజమహేంద్రవరం గోదావరి పుష్కర ఘాట్‌లో అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయని, భక్తులు పుణ్యస్నానం చేయాలంటే అన్ని రకాల రోగాలు తెచ్చుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. 2027 జూల్కైలో గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో పుష్కరాల రేవులో భారీ ఎత్తున నాచు, ప్లాస్టిక్, చెత్తా చెదారం పేరుకుని పోతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. గోదావరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పుష్కరాల రేవు వద్ద పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేకంగా పడవలు ఏర్పాటు చేసుకుని నదిలో పేరుకుని



పోయిన నాచు, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 95 కోట్ల రూపాయలతో హుకుంపేట వద్ద 65 ఎంఎల్‌డి నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని, ఇప్పటివరకు 50 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయన్నారు. నగరంలోని ఆసుపత్రులు, హోటల్స్, పరిశ్రమలు ఇతర సంస్థల నుంచి వస్తున్న వ్యర్థాలన్ని గోదావరిలోనే కలిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం 55 ఎంఎల్‌డి వ్యర్థాలను శుద్ధి చేయకుండానే మళ్లీ గోదావరిలోనే కలిపేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గోదావరి నది పూర్తిగా కలుషితం అవుతోందరి, కార్పొరేషన్ కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ప్రజలందరూ తప్పనిసరిగా కాచి వడకట్టుకుని తాగాలని సూచించారు. మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు 100 కోట్ల రూపాయల నిధులు అఖండ గోదావరి ప్రాజెక్టుకు వచ్చేస్తున్నాయని చెబుతున్నారని, ముందుగా ప్రజలు పుష్కరఘాట్‌లో పుణ్య స్నానం చేసేందుకు పరిశుభ్రమైన నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఒకసారి గోదావరి నదిలో పరిస్థితిలో పరిశీలన చేయాలని, పురుగులు, చెత్త చెదారం కూడా చాలా ప్రమాదకరంగా వ్యాపిస్తున్నాయన్నారు. గోదావరి పుష్కరాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నీటిలోనే స్థానం చేస్తారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కమీషనర్, హెల్త్ ఆఫీసర్, ఎస్ఇ ఇతర అధికారులు రేవులను అసలు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు ఇలాగే వ్యవహరిస్తే గోదావరి పుష్కరాలు అట్టర్ ఫ్లాఫ్ కావడం ఖాయమని ఎద్దేవా చేసారు. కార్యక్రమంలో సమితి సభ్యులు సిహెచ్ఎస్ వీరభద్రరావు, ఎస్‌వివి రెడ్డి, ఎన్.అప్పారావు, ఎంఆర్ల్ శర్మ, పి.రాంబాబు, కెఎస్ పట్నాయక్, ఆజాద్ రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమేజాన్ వెబ్ సర్వీసెస్" పై శిక్షణా కార్యక్రమం

**మైలవరం జూన్ 23 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సి ఎస్ ఈ విభాగం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఏ ఐ & డి ఎస్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో 23-06-2025 నుండి 12-07-2025 "అమేజాన్ వెబ్ సర్వీసెస్" ఎ డెబిల్యూ ఎస్ పై మూడు వారాల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడింది. ఇందులో ఇండస్ట్రీ భాగస్వామి అయిన స్మార్ట్ బ్రిడ్జ్ సంస్థతో సహకారంగా శిక్షణ ఇవ్వబడుతోంది. ఈ కార్యక్రమానికి సిహెచ్ యుక్తేష్ , డైరెక్టర్ అండ్ అకాడమిక్ ఇనిషియేటివ్, స్మార్ట్ బ్రిడ్జ్ వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక టెక్నాలజీ రంగంలో క్లౌడ్ కంప్యూటింగ్ యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ, విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన నైపుణ్యాలను పొందాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ శిక్షణా శిబిరానికి ఎస్. నాగార్జున రెడ్డి, సి ఎస్ ఈ హెచ్ ఓ డి మరియు పి. భగత్, ఎ ఐ & డి ఎస్ హెచ్ ఓ డి కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. అలాగే డి. వీరయ్య, సి ఎస్ ఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ గా సహకార కన్వీనర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సి ఎస్ ఈ మరియు ఏ ఐ %డ% డి ఎస్ విభాగాలకు చెందిన అధ్యాపకుల చురుకైన సమన్వయంతో, ఈ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతోంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏ డెబిల్యూ ఎస్ సాంకేతిక పరిజ్ఞానంతో తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోనున్నారు.






## ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల పుట్టినరోజు తేదీలను అనుమతించాలి

**పాలకొల్లు, జూన్ 23,మనం ప్రతినిధి :** ఆధార్ కార్డుల లో మార్పులు చేసుకునేందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ధ్రువీకరణ పత్రాలను కూడా అనుమతించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మార్పుల కోసం పదవ తరగతి మార్కులు జాబితా ను, పాస్ పోర్ట్ ను మాత్రమే అనుమతిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆధార్ కార్డులు తయారీలో సిబ్బంది గతంలో అవగాహన లేకుండా అప్పట్లో ప్రజలు చెప్పిన తేదీలతో ఆధార్ కార్డులు తయారు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆధార్ కార్డులు చాలా చోట్ల తప్పులు తడక గా మారాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకుంటే అనర్హులుగా తేలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విధమైన పద్ధతి అవలంబించడంతో బిఎస్ఎన్ఎల్ తదితర ఉద్యోగులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. బిఎస్ఎన్ఎల్ పింఛన్ల దారులు కూడా ఈ ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకు పింఛన్లు చెల్లించి ఇప్పుడు ఆధార్ కార్డుతో పుట్టిన తేదీలను సరి పోల్చుకోవాలని చెప్పడం ఏంటని విమర్శిస్తున్నారు.. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పుట్టినరోజు, తేదీలు, నెలలు సంవత్సరం కూడా ప్రాథమిక,ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఇచ్చే సర్టిఫికెట్లను కూడా పరిగణలోకి తీసుకుని ఆధార్ కార్డులను మార్పు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యం సొమ్ములు ఇవ్వండి మహాప్రభో...

### అన్నదాతల ఆవేదన

**పాలకొల్లు, జూన్ 23, మనం ప్రతినిధి :** ధాన్యం విక్రయించి రెండు నెలలు కావస్తున్న ధాన్యం సొమ్ములు ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతులకు సొమ్ములు వారి ఖాతాలకు జమ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే మొదట్లో ఆ విధంగా జమ చేశారని అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాల్వా ధాన్యం మిల్లులకు అప్పగించి రెండు నెలలు కావస్తున్నా ధాన్యం సొమ్ములు రాకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చే విధం లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఖరీఫ్ సాగుకు సమాయత్వం కావాల్సిన తరుణం లో పెట్టుబడులు పెట్టేందుకు సొమ్ములు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రైతులు గగ్గోలు పెడుతున్నారు. కావున తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రబీ ధాన్యం సొమ్ములను ఖాతాలకు జమ చేసి ఆదుకోవాలని రైతులు కూటమి ప్రభుత్వానికి అన్న దాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ఒలింపిక్ రన్ నిర్వహణ.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్.






**జగ్గంపేట జూన్ 23: మనం న్యూస్ :** కాకినాడ జిల్లా, జగ్గం పేట ఒలింపిక్ అసోసియేషన్ కాకినాడ వారి సౌజన్యంతో ఒలింపిక్ రన్ – 2025 జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. ఒలింపిక్ గేమ్స్ జూన్ 23 1894 సంవత్సరంలో ఏథెన్స్ లో ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని జగ్గంపేట పట్టణం లోని హై స్కూల్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు వరకు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులచే ఒలింపిక్‌డే ర్యాలీ ,జూడో జిమ్మ అండ్ కరాటి మాస్టర్ టీవీవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ఒలింపిక్ రన్ ప్రారంభించి క్రీడాజ్యోతి పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ వై ఆర్ కె మాట్లాడుతూ క్రీడాకారులు రాణించి జాతీయ స్థాయిలో ఎదగాలన్నారు. ఒలింపిక్ క్రీడల ద్వారా దేశానికి గౌరవం, శాంతి, ఐక్యత ప్రోత్సహించడం వంటివి ఏర్పడుతాయన్నారు. క్రీడాకారులుగా రాణిస్తే ప్రభుత్వం వారిని గుర్తించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ టీవీఎస్ రంగారావు, డ్రిల్ మాస్టర్ నాగమణి, టి లక్ష్మణరావు, కే సాయికృష్ణ, వై దేవి కృష్ణ, ఎం వెంకటేష్, జయంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 11వ మండల మహాసభ




**కొయ్యలగూడెం జూన్ 23(మనం ప్రతినిధి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొయ్యలగూడెంలో 11వ మండల మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభకు లక్ష్మణరావు పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలంలో శాఖలు నిర్మాణం జరగాలి ప్రజా సంఘాల నిర్మాణం చేయాలి అలాగే జులై 5,6,7 తేదీల్లో చింతలపూడిలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిశ రాము రమణ రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు బాలకృష్ణ,టీవీఎస్ రాజు, కొయ్యలగూడెం మండల కార్యదర్శి ఆంజనేయరాజు బుట్టాయిగూడెం మండల సహాయ కార్యదర్శి భేతి కిషోర్ దుగ్గిరాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ అమలు చేయడంలో అధికారుల అలసత్వం

**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 23 మనం న్యూస్ :** జంగారెడ్డిగూడెం పట్టణం లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండు ఏ ప్రభుత్వ కార్యక్రమాలలోను ప్రోటోకాల్ పాటించట్లేదు ఈ మధ్య జూన్ 16వ తారీకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డి గూడెం బాలురు ఉన్నత పాఠశాల నందు జరిగే పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ గాని చైర్పర్సన్ కి గాని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి ఇష్టానుసారం నిర్వహించారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో జరగకూడదని దీనికి సంబంధించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బత్తిన లక్ష్మీ మరియు కౌన్సిలర్లు జంగారెడ్డిగూడెం ఆర్డీవోని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.



# జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో జర్మన్ భాష శిక్షణ ప్రారంభ సభ

## ఇతర భాషల్లో నైపుణ్యం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు

**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డిసి) మరియు స్కిల్‌బీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జర్మన్ భాష శిక్షణ కార్యక్రమం ప్రారంభ సభ సోమవారం మధ్యాహ్నం జీఎస్ఎల్ మెడికల్ కాలేజ్ నిర్వహించారు. జర్మనీ భాధ నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 50 మంది ఎంపికైన నర్సులు హాజరయ్యారు. వీరిని అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు ఉద్యోగాలకు సిద్ధం చేయడం ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనీ వ్యవస్థాపక చైర్మన్, జీఎస్ఎల్ డా. గన్ని భాస్కరరావు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యం కలిగి, విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందేందుకు నర్సులకు మార్గం సుగమనం అయిందన్నారు. ఇటువంటి శిక్షణా తరగతులు నిర్వహించడం, భాషా అభ్యాసాన్ని ఉపయోగించుకుని ప్రతిభను



చాటుకోవాలని సూచించారు. ఏపీఎస్ఎస్‌డిసి మరియు స్కిల్‌బీ




సంస్థల ప్రతిష్టాత్మక కృషిని వక్తలు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు ప్రిన్సిపాల్, జీఎస్ఎల్ నర్సింగ్ కాలేజీ డా. గీతా ప్రవీణా , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏపీఎస్ఎస్‌డిసి మనోహర్, ప్రాంతీయ ఉపాధి అధికారి టి. అనిల్ , జిల్లా ఉపాధి అధికారి జి..హరిశ్చంద్ర ప్రసాద్ , ప్రోగ్రాం ఇంచార్జి మేనేజర్, ఏపీఎస్ఎస్‌డిసి బి. సాయి కృష్ణ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి - వి.డి.జి.మురళి, వైద్యాధికారి రాజానగరం, ఆరోగ్య శాఖ , డా. రామ్ భాస్కర్ , వ్యవస్థాపకుడు, స్కిల్‌బీ ఉజ్వల్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

# 28న తెనాలిలో జరుగుతున్న మానవ హక్కుల పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి



**గాంధీనగర్ జూన్ 23 మనం న్యూస్: :** తెనాలి పోలీసులు దళిత, మైనార్టీ యువకులపై చేసిన అరాచకత్వాన్ని, మానవ హక్కుల ఉల్లంఘనను నిరసిస్తూ తెనాలి పట్టణంలో జూన్ 28న సాయంత్రం నాలుగు గంటలకు జరిగే మానవ హక్కుల పరిరక్షణ సదస్సును జయప్రదం చేయాలని ఆ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విజయవాడ గాంధీనగర్ లో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర్ రావు మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్, కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంఁడ్రూ మాల్యాద్రి, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, రెల్లి సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి ప్రసాద్ తదితర నాయకులు ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెనాలి పోలీసులు దళిత మైనారిటీ యువకులపై అక్రమ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో, బహిరంగ ప్రదేశాల్లో అరికాళ్ళపై లాఠీలు విరిగేటట్లుగా అమానుషంగా దాడి చేసిన సంఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలన్నారు. చట్టఉల్లంఘనకు పాల్పడిన తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాముల నాయక్, తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ బాబులతో పాటు ఈ అరాచకం లో పాల్గొన్న కానిస్టేబుల్ పై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు. తెనాలి పోలీసులు దళిత యువకులపై నడిరోడ్డుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని సమర్ధించి వారికి వత్తాసు పలికిన గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు రాష్ట్ర మంత్రులు ముఖ్యంగా హోం మంత్రి పోలీస్ చట్ట వ్యతిరేక చర్యలను బలపరుస్తూ చేస్తున్న వ్యాఖ్యలపై ఉన్నత న్యాయస్థానాలు జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 28న తెనాలి పట్టణంలో జరిగే మానవ హక్కుల పరిరక్షణ సదస్సుకు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ,దళిత బహుజన ఫ్రంట్, ప్రజాస్వామిక వాదులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ట్రైబల్ పిల్లల శిక్షణకు విద్యా పదార్థాల పంపిణీ




**గాంధీనగర్ జూన్ 23 మనం న్యూస్ :**ట్రైబల్ పిల్లల చదువుకు మరింత మద్దతు అందించేందుకు నవజీవన్ బాలభవన్ సంస్థ నిరంతరం పనిచేస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ జోసఫ్ తెలిపారు.విజయవాడలోని నీతోడు మానసిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నాడు ట్రైబల్ కమ్యూనిటీకి చెందిన బాలబాలికలకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసిపి ప్రముఖ నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవజీవన్ బాలభవన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ జోసఫ్ తంబి మాట్లాడుతూ "గత 30 సంవత్సరాలుగా ట్రైబల్ వెల్ఫేర్ బాలల కోసం మా సంస్థ కమ్యూనిటీ స్థాయిలో కృషి చేస్తోంది. విద్యా సామగ్రి అంటే పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, కొలతలు తదితర సాధనాలను వారికి అందించి చదువు మీద ఆసక్తి కలిగించే విధంగా మా పని సాగుతోంది. అంతేకాకుండా వారికి అవసరమైన డాక్యుమెంట్లు (జన్మసర్టిఫికెట్, ఆధార్, బ్యాంకు ఖాతా మొదలైనవి) పొందే దిశగా మా స్టాఫ్ సభ్యులు వారికి సహకరిస్తున్నారు" అని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ "నవజీవన్ బాలభవన్ సంస్థ కమ్యూనిటీ అభివృద్ధిలో విశేష పాత్ర పోషిస్తోంది. చదువు మానేసిన పిల్లలు, మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి సహాయం అందించడంలో ఈ సంస్థ చేసిన కృషి అభినందనీయమైంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ ఎం.డి. వసంతకుమారి, నర్స్ సునీత, డాక్యుమెంటేషన్ ఇంచార్జి శ్రావణ్ కుమార్, బోస్కో లెర్నింగ్ సెంటర్ టీచర్లు శ్రావణి, ఆశ, పావని, సుజాత, రెబక, సుభాషిని, తిరుపతమ్మ, మేరీ, పెద్దింట్లమ్మ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# కర్కశపు తండ్రిని కటకటాలు పాలు చేసిన పోలీసులు

**మైలవరం జూన్ 23 మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఇటీవల ఇద్దరు చిన్నారులను కర్కసంగా కన్న తండ్రి హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖ రాసి కనబడకుండా పోవడం కలకలం రేపింది. ఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ లెటర్ ఆధారంగా హత్యకు గురైన చిన్నారులు కన్న తండ్రి హతమార్చాడని అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకుంటారని ఆ లేఖలో ఉండటంతో పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం ఫెర్రీ తదితర నది పరివాహక ప్రాంతాల్లో గాలించారు. ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి చివరకు హంతకుడిని పట్టుకున్నారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం:**

ఈనెల 12వ తేదీన స్థానికులు సమాచారంతో మైలవరంలోని స్థానిక మారుతి నగర్ లో ఓ రేకుల షెడ్డు నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ ఇంటి తలుపులు తెరిచి చూడగా ఇద్దరు చిన్నారులు విగత జీవులుగా పడి ఉన్నారు. పోలీసులు తెలిపిన దాని ప్రకారం ఆ చిన్నారులు వేములవాడ హిరణ్య12, వేములవాడ సాయి 9, ఆర్థిక సమస్యలతో మరియు భార్యపై అనుమానంతో చిన్నారులను కన్న తండ్రి హత్య



చేశాడు. అని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. నిందితుడు రవిశంకర్ ఆయన భార్య , వేములవాడ చంద్రిక గత కొంతకాలంగా విడివిడిగా ఉంటున్నారు. ఆమె ఉపాధి నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు వెళ్లింది. భార్య భర్తల మధ్య చాలా రోజులుగా గొడవలు జరుగుతున్నాయి.

నిందితుడు రవిశంకర్ కు భార్యపై అనుమానం ఉండటంతో ఆ పిల్లలు తనకే పుట్టారా అని పలుమార్లు భార్యను ప్రశ్నించడం,



అనుమానంగా చూడటం లాంటివి చేసేవాడని పోలీసులు విచారణలో తేలింది అన్నారు. ముందుగా చిన్నారి సాయిను ఓ చీర సహాయంతో ఉరివేసి. అనంతరం హిరణ్యను దిండుతో ముఖంపై అదిమీ ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశాడు. పోలీసులను తప్పుదారి పట్టించేందుకు ఇబ్రహీంపట్నం ఫెర్రీలో సిమ్ కార్డ్ వదిలి వైజాగ్ లో నిందితుడు ఉన్నట్టు పేర్కొన్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నారు. ్టలో హాజరుపరచునున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

## క్షయ వ్యాధి పై అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ టి నీరజ




**పాలకొల్లు, జూన్ 23,మనం ప్రతినిధి :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర టిబి ముక్తి భారత్ కన్సల్టెంట్ టి. నీరజ సందర్శించి పి హెచ్ సి లో టి.బి పరీక్షలు చేయు ల్యాబ్ ను. ప్రసవ గదిని. ఇంజక్షన్లు ఇచ్చు గదిని పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రెండు వారాలకు మించి దగ్గు. దగ్గుతోపాటు తేమడ పడుట. సాయంత్రం వేళ జ్వరం వచ్చుట. బరువు తగ్గుట. ఆకలి మందగించుట తదితరు లక్షణాలు ఉంటే వెంటనే ఏ ఎన్ ఎం. ఆశ కార్యకర్తను సంప్రదించి తెమడ పరీక్ష చేయించుకోవాలని. దాని ద్వారా వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వీటితో పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున పోషకాహారం నిమిత్తం రూ.6000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తుల దగ్గు వచ్చినప్పుడు తెమడ ఎక్కడపడితే అక్కడ వేయరాదని దాని వలన ఇతరులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఇంటిలోని వ్యక్తులు మరియు డాక్టర్లు. పరీక్షలు చేయు సిబ్బంది. ఏఎన్ఎం. ఆశా కార్యకర్తలు తీసుకోవలసిన జాగ్రత్తలపైన బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు తెలియజేసి గతంలో పరిశీలించిన దానికి ఇప్పటికీ వచ్చిన మార్పులపై సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్. స్టేట్ మైక్రో బయాలజిస్ట్ కె.సందీప్ .ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి. ఎలిజిబెత్. సూపర్వైజర్ ఎస్. కె. అమలేశ్వరరావు. ఫార్మసిస్ట్ పివి స్వామి. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. ఎస్ టి ఎస్ కే సత్తిబాబు. ల్యాబ్ టెక్నీషియన్లు కే. వరప్రసాద్. సిహెచ్ ప్రసాద్. బి. లక్ష్మీనారాయణ. స్టాఫ్ నర్సులు సౌజన్య. ప్రియాంక. టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కు ఫర్నిచర్ బహుకరణ



**పాలకొల్లు, జూన్ 23,మనం ప్రతినిధి :** పాలకొల్లు మండలం పందిగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 10 వేల రూపాయలు విలువైన టేబుల్ మరియు కుర్చీ ని పాలకొల్లు పట్టణానికి చెందిన తెలనాకుల కిరణ్ కుమార్ బహూకరించారు.ఈ సందర్భంగా దాతకు మరియు ప్రోత్సాహం అందించిన వాకర్స్ క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్ మాస్టారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిల్లా సురేష్ బాబు కృతజ్ఞతలు తెలియచేశారు.

## దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఎంఇఓ బాలు







**మైలవరం జూన్ 23 మనం న్యూస్:** దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎల్.బాలు కోరారు. తారకరామానగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో దాతలు జూలూరు చంద్రశేఖర్ పేరుతో ఆయన కుమారుడు జూలూరు రాము దంపతులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపించగా ఎంఇఓ బాలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లల చదువు కొరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అందులో భాగంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టులతో కూడిన కిట్లను అందజేస్తుందన్నారు. దానికి తోడు దాతలు కూడా విద్యార్థుల చదువుకు చేయుతను అందించడం అభినందనీయమని అన్నారు. ఆర్థిక అసమానతలు దూరం కావాలంటే అది చదువుతోనే సాధ్యపడుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ మాస్టారు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి విద్యార్థులకు పుస్తకాలు అందించిన జూలూరు రాము కు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయనిలు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గొడుగులు పంపిణీ



**ఆలమూరు జూన్ 23 మనం న్యూస్.** మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు గొడుగులు పంపిణీ చేశారు. సుమారు 60 మంది విద్యార్థులకు ఆయన సొంత నిధులతో ఈ గొడుగులను ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. వర్షాకాల సమయంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంటి నుండి బడికి వచ్చే సమయంలో వర్షాలు కురిస్తే తడిచిపోకుండా ఉండేందుకు గొడుగులు ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనన మరణాల నమోదు నూరు శాతం జరగాలి

### – అత్యంత సరళీకృతంగా ధృవీకరణ పత్రాలను జారీ చేయాలి: కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం జూన్ 23, మనం న్యూస్ :** జనన మరణాల నమోదుకు సంబంధించిన అప్లికేషన్లు ఎక్కడా కూడా పెండింగ్ లేకుండా నూరు శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ఏసి) పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పబ్లిక్ హెల్త్ విభాగాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఎంత మంది ఉద్యోగులు, సిబ్బంది ఉన్నది అడిగి తెలుసుకున్నారు. కాసేపు అర్జీదారులతో మాట్లాడారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. సర్టిఫికెట్ల జారీకి ఎంత సమయం పడుతున్నదో వివరాలు సేకరించారు. డ్యాష్ బోర్డును పరిశీలించి.. పెండింగ్ అప్లికేషన్స్ పై ఆరా తీశారు. 2023లో సవరించిన జనన మరణాల నమోదు చట్టం ప్రకారం అప్డేటెడ్ సిఆర్ఎస్ పోర్టల్ ద్వారా జనన ధృవీకరణ పత్రాల్ని పొందాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. డెత్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి మరణానికి గల కారణాన్ని తప్పక నమోదు చేయాలన్నారు. అత్యంత సరళీకృతంగా ధృవీకరణ పత్రాల జారీకి అధికారులు కృషిచేయాలని సూచించారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బందిపడకూడదని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు ఉన్నారు.

## వైసిపి యువత పోరు

### తమ తప్పిదాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికే

### ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి.



**కొత్తపేట జూన్ 23 మనం న్యూస్.** గత ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో వైసీపీ యువతకు చేసిందేమి లేదని, వరుస తప్పిదాలు, కట్టు కథలు తప్ప గత ప్రభుత్వహయాంలో చేసిన అవకతవకలతో ఉక్కిరి బిక్కిరవుతున్న వైసీపీ, ఆ పార్టీ అధినేతతో పాటు ఆ పార్టీ నేతలు చేసిన తప్పులు కప్పి పుచ్చుకోవడానికి వికృత చేష్టలుకు పాల్పడుతున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి విమర్శించారు. సోమవారం మీడియతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించిందని, తల్లికి వందనం విడుదల చేసి విద్యార్థుల చదువులకు భరోసా ఇచ్చిందన్నారు. రౌడీలు , గంజాయి ముఠాలకు దన్నుగా పరామర్శలు చేయడమే పనిగా పెట్టుకున్న వైసిపి నేతలు, అల్లరి మూకల వ్యవహార శైలి చూసి జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. క్రిమినల్స్ , నేరస్తులను సమర్థించే స్థితికి వైసీపీ నేతలు చేరుకున్నారని, ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చడానికికూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయడానికే వైసిపి యువత పోరు చేపట్టిందని, విద్యాధికులైన యువత వైసీపీ నిజస్వరూపాన్ని గ్రహిస్తున్నారని అయన తెలిపారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ జూన్ 23 మనం న్యూస్) :** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో సోమవారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, దత్త జ్యోతి, గద్దల ధనలక్ష్మి, సముద్రాల వినయ్ కుమార్, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల నిరసన





**ఆచంట జూన్ 23 మనం న్యూస్ :** ఉద్యోగ భద్రత లేకపోయినా బుడిబుడి నడకల చిన్నారులకు ప్రతి దినం ఉదార స్వభావంతో సేవ చేస్తున్న అని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆచంట మండల అంగన్వాడీ కార్యకర్తలు భీమవరం కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మారుతున్న జీతాలు పెంచలేదు అని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాక అంగనవాడి కార్యకర్తలకు అత్యాధునిక చరవానిలు (స్మార్ట్ ఫోన్లు) గత ప్రభుత్వం పంపిణీ చేసింది ఆ సెల్ ఫోన్లు పనిచేయకపోవడంతో నెల నెల జీతాలు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా అప్పుచేసి వేరే సెల్ ఫోన్లు 15000 రూపాయలతో కొనుగోలు చేసి యధావిధిగా విధులు నిర్వహిస్తున్నామని అంగనవాడి కార్యకర్తలు అన్నారు ఇదిలా ఉండగా ప్రతినెల వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు అందించేందుకు మమ్ములను ప్రభుత్వం వాడుకుంటుందని అన్నారు అంతేకాక ఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్రతి రాజకీయ సభలకు అంగనవాడి కార్యకర్తలు హాజరు కావాలని ఆదేశిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమస్యపై ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన దృష్టి సారించి ఉద్యోగ భద్రత కల్పించాలని సెల్ఫోన్ ద్వారా ఫేస్ యాప్ ను రద్దు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు.

## అధికారిక కార్యక్రమాల్లో మమ్మల్ని ఎందుకు పిలవరు

### అధికారులను ప్రశ్నించిన ఎం పి పి యరగొర్ల నగేష్



**హనుమాన్ జంక్షన్: జూన్ 23 మనం న్యూస్ :** గత మూడు సంవత్సరాలుగా తమకు ప్రభుత్వం నుండి రావలసిన గౌరవ వేతనం అందటం లేదని పలువురు మండల పరిషత్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బాపులపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎం పి పి యరగొర్ల నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ గత 30 నెలలుగా రావలసిన 90 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. మండల పరిషత్ సభ్యులకే కాకుండా జిల్లా పరిషత్ సభ్యులకు ఒక్కొక్కరికి లక్షా ఎనభై వేల రూపాయలు బకాయి ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో తమకు కనీసం ఆహ్వానం ఇవ్వటం లేదని ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రజా ప్రతినిధులకు విలువ ఇవ్వరా అని అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో మట్టి అక్రమంగా తరలిస్తున్నా అధికారులుగా మీకు సంబంధం లేదా అని ప్రశ్నించారు. మాకు విలువ లేనప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఇంకా బాపులపాడు ఎం ఆర్ ఓ బండ్రెడ్డి మురళీ కృష్ణ, ఇంఛార్జి ఎం డి ఓ త్రినాథరావు, జెడ్ పి టి సి సభ్యులు కొమరవల్లి గంగా భవానీ, వైస్ ఎం పి పి చందు రమాదేవి, ఇతర అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జూన్ 26న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

**ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ**

**దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టు.. తద్వారా గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు**

**హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, అధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి..**

**గోదావరికి నిత్యహారతి, ఎక్స్ పీరియన్స్ సెంటర్ గా కడియం నర్సరీ, పర్యాటక కేంద్రంగా బ్రిడ్జిలంక, నిడదవోలు..**

**ప్రఖ్యాత కోట సత్తెమ్మ ఆలయానికి సరికొత్త శోభ**

**ఇప్పటికే పుష్కర్ ఘాట్ల అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తి..తొలుత పుష్కర్ ఘాట్ సుందరీకరణ పనులు ప్రారంభం**

**2027 గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టు పనులు పూర్తికి చర్యలు.. తద్వారా 8వేల మందికి పైగా యువతకు ఉపాధి, ఆర్థిక అభివృద్ధి**

**కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.375 కోట్లతో ఏపీ టూరిజం అభివృద్ధి**

**శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు ధన్యవాదాలు**

**మాజీ సీఎం జగన్ ప్రతి పర్యటనలోనూ ఘర్షణలకు తావిచ్చేలా వ్యాఖ్యలు, విధానాలు..**

**సినిమా డైలాగులు రాజకీయాల్లో వాడటం సరైన విధానం కాదని హెచ్చరిక**

**జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదని ప్రజలు తీర్మానాలు చేయాలి**

**రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం జూన్ 23 మనం బ్యూరో :** అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, కేంద్రం ద్వారా రాష్ట్ర పర్యాటకానికి వచ్చిన నిధులు, యోగాంధ్ర-2025 విజయం, తమిళనాడు మురగన్ సదస్సు, తాజా రాజకీయ అంశాలు, సినిమా పాలసీ తదితర అంశాలపై కూలంకషంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో కేంద్రం ద్వారా దాదాపు రూ.375 కోట్ల విలువైన పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు పట్టుదల, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీల సంపూర్ణ సాయంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు సాకారమయిందన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. తద్వారా ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని, తద్వారా 8వేల మందికి పైగా ఉపాధి కలిగి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే...

**హేవలాక్ వంతెన పునర్నిర్మాణం:.....**

కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ నిధులతో చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మించి చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా చేయాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై 54 స్పాన్‌లు ఉన్నాయని, వీటిలో 25 స్పాన్‌లను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. హేవలాక్ వంతెన ప్రాంతంలో ఒక్కో స్పాన్ క్రింద ఒక్కో థీమ్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. అందులో రాజమహేంద్రవరం చరిత్ర, ఏపీ చరిత్రను తెలిపే స్పాన్ ఉంటుందన్నారు. జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ (క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హోలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. ఈ థీమాటిక్ జోన్‌లకు అనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఉపయోగంలో లేని బ్రిడ్జిని కూల్చేదామని రైల్వే శాఖ భావించినప్పుడు ఉభయ గోదావరి జిల్లాల ప్రజల సెంటిమెంట్ ను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని నేపథ్యాన్ని వివరించారు. ప్రజల ఉపయోగార్థం, సందర్శనార్థం చేపట్టే ప్రాజెక్టులో భాగంగా బ్రిడ్జి భద్రతా ప్రమాణాలపై దృష్టి కేంద్రీకరించామన్నారు. నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్రోగ్రాం ప్రకారం పర్యావరణ కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

**పర్యాటక కేంద్రంగా బ్రిడ్జిలంక:......**

18వ స్పాన్ అనంతరం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రిడ్జిలంకలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేగాక గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గేమింగ్ జోన్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కల్పిస్తామన్నారు.

**అధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి..గోదావరికి నిత్యహారతి:......**

అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ల అభివృద్ధికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, తొలుత పుష్కర్ ఘాట్ సుందరీకరణ పనులు ప్రారంభిస్తామన్నారు. అధ్యాత్మిక గమ్యస్థానంగా పుష్కర్ ఘాట్ ను తీర్చిదిద్దుతామన్నారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. పుష్కర్ ఘాట్ ను గోదావరి హారతికి, పవిత్ర స్నానాలకు ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు కేవలం స్నానాలు చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతున్నదన్నారు.. అక్కడ ఎలాంటి అధ్యాత్మిక వాతావరణం లేదని, అఖండ గోదావరి ప్రాజెక్టు అమలు చేసిన అనంతరం ప్రపంచ స్థాయి వసతులు కల్పించి అధ్యాత్మిక వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఏడాది పొడవునా యాత్రికులు పుష్కర్ ఘాట్ లో స్నానమాచరించేలా ఏర్పాట్లు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

**పర్యాటక కేంద్రంగా నిడదవోలు..ప్రఖ్యాత కోట సత్తెమ్మ ఆలయానికి కొత్త శోభ:.....**

విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖ ద్వారం, ఎత్తైన రాజగోపురంతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తెమ్మ దేవాలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నామని, ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నిడదవోలు శాసనసభ్యుడిగా త్రిశక్తి స్వరూపిణి కోట సత్తెమ్మ తల్లి ఆలయాన్ని డీపీఆర్ లో అంతర్భాగం చేసి ఆలయంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శ్రీకారం చుట్టానన్నారు.

**సమిశ్రగూడెం గోదావరి కాలువ చెంతన గోదావరి హారతి ఘాట్ ఏర్పాటు:.....**

భారతదేశంలో రెండవ పొడవైన నదిగా పేరుగాంచడంతో పాటు రాజమహేంద్రవరానికి జీవనాడి అయిన గోదావరి కాలువను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నామన్నారు. గోదావరి హారతి ఘాట్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. గోదావరి చుట్టు ప్రక్కల పర్యాటకులు ఆహ్లాదంగా సేదతీరేలా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఆస్వాదించేలా, కాలువలో పడవపై షికారు చేసే విధంగా తీర్చిదిద్దనున్నామన్నారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.375 కోట్లతో ఏపీ టూరిజం అభివృద్ధి:.....**

శాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి, రూ.75.91 కోట్లతో గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. సీబీడీవో (చార్టర్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్) స్కీమ్ ద్వారా అన్నవరం, నాగార్జున సాగర్ లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇవే గాక ప్రసాద్ స్కీమ్, స్వదేశీ దర్శన్ -2 నిధుల ద్వారా రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేగాక అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అమరావతి, నాగార్జున కొండ, తొట్ల కొండ, బావి కొండ, ఆదుర్రు, ఘంటసాల తదితర బౌద్ధమత వ్యాప్తి చెందిన ప్రాంతాలను బుద్ధిస్ట్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఇటీవల రెండు మూడు పర్యాయాలు న్యూఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసినప్పుడు సంబంధిత డీపీఆర్ లు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఈ అంశాన్ని ప్రకటించినట్లు గుర్తుచేశారు.

**ఉపాధి కల్పన, సంపద సృష్టి టూరిజం అభివృద్ధి ప్రధానం....**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిసారి టూరిజం అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన, సంపద సృష్టి జరుగుతాయని అంటారు..ఆ మాటలు అక్షర సత్యాలు అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని, హెూటల్స్, రిసార్ట్స్ ఏర్పాటు అవుతాయన్నారు. తద్వారా 8వేల మందికి పైగా యువతకు ఉపాధి కలిగి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక ఎంట్రెన్స్ ఫీజు, పర్యాటక కార్యకలాపాలు, రిటైల్ స్టోర్స్ తదితర వాటివల్ల ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు తెలిపారు.

**2027 గోదావరి పుష్కరాల నాటికి అఖండ గోదావరి పనుల పూర్తికి చర్యలు....**

గోదావరి పుష్కరాల సమయంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పర్యాటక ప్రాంతాలకు రోడ్లు, రవాణా తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉభయ గోదావరి జిల్లాలు అద్భుత సుందర పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లుతాయన్నారు. రాష్ట్రంలో ఒబెరాయ్ గ్రూప్ 5 ప్రాంతాల్లో తమ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని మంత్రి దుర్గేష్ వివరించారు. పిచ్చుకలంకలో రిసార్ట్ లు ఏర్పాటు చేసేందుకు వారి బోర్డు



తీర్మానించిందన్నారు. త్వరలో పిచ్చుకలంక పర్యటనకు ఒబెరాయ్ గ్రూప్ వస్తుందన్నారు. ఆ పర్యటన తర్వాత ప్రాజెక్టు పట్టాలెక్కుతుందన్నారు.

**సినిమారంగంలో ప్రతి ఒక్కరికీ లబ్ధి కలిగేలా ఫిల్మ్ పాలసీ.....**

రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలని భావించి సీఎం, డిప్యూటీ సీఎంలు అందరికీ ఉపయోగడపడేలా సమగ్రవిధానంతో కూడిన ఫిల్మ్ పాలసీ రూపకల్పనకు చర్యలు చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సినిమారంగానికి చెందిన అందరితో చర్చించి పాలసీపై తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి సినిమా విడుదల సమయంలో తరుచూ కొన్ని సమస్యలు ఎదురవుతుంటాయని వాటన్నింటికి చెక్ పెడతామన్నారు. ఏ కొందరికో ఉపయోగడేలా కాకుండా అందరికీ ఉపయోగపడేలా సమగ్ర విధానంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

**యోగాను కొనసాగిద్దాం.....**

అంతర్జాతీయ యోగా డేని ఏపీలో నిర్వహించాలన్న ప్రధాని పిలుపు మేరకు సీఎం చంద్రబాబునాయుడు విశాఖలో నిర్వహించడం,అది పెద్ద ఎత్తున విజయవంతం కావడం ఆనందంగా ఉందని మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రజలు ఇలా అందరి సమిష్టి కృషితో కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. సీఎం పిలుపుతో నెల రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో యోగాకు స్థానం కల్పించామన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం కావాలని సూచించారు. యోగాను జీవితాంతం కొనసాగించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ఉద్దేశమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదంతో ప్రభుత్వ పాఠశాలల్లో యోగాను ఒక కార్యక్రమంగా చేయాలని, పాఠ్యాంశంగా తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మానసిక, శారీరక ధృడత్వాన్ని ఇచ్చేలా యోగాను ప్రత్యేక కార్యక్రమంగా తీర్చిదిద్ది పట్టాలెక్కించేందుకు సీఎం ప్రణాళికలు చేస్తున్నారని వివరించారు.

**సమాజంలో అశాంతిని రెచ్చగొట్టేలా మాజీ సీఎం జగన్ మాట్లాడిన మాటలు దేనికి సంకేతం?**

బాధ్యత కలిగిన నాయకులు రపా రపా ... అంటూ సినిమా డైలాగులు బహిరంగంగా వాడి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. ప్రజాస్వామ్యంలో అలాంటి డైలాగులు సహేతుకమైనవి కాదని, తద్వారా అశాంతి హెచ్చుమీరుతుందని మాజీ సీఎం జగన్ బాధ్యతాయుతంగా చెప్పాల్సింది పోయి ప్రోత్సహించడం ఎంతవరకు కరెక్టు అని ప్రశ్నించారు. ఆయన ఇలాంటి డైలాగులు మంచివే అని అనడం ద్వారా ఆయన మాట్లాడే మాటలకి హేతుబద్ధత ఉంటుందా అని నిలదీశారు. అలాంటి వ్యక్తి మాటలకి విలువ ఇవ్వాలా అని ప్రశ్నించారు. సమాజంలో అశాంతిని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సబబు అన్నారు. అలాంటి వ్యాఖ్యలను మేం ఆమోదించాలా అన్నారు. అలాంటి వ్యాఖ్యలను ప్రశ్నిస్తే వక్రభాష్యాలు పలుకుతున్నారని మంత్రి దుర్గేష్ ఆరోపించారు. ఆయన ప్రతి పర్యటనలోనూ ఘర్షణలకు తావిచ్చేలా వ్యాఖ్యలు, విధానాలు ఉంటున్నాయన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో యుద్ధవాతావరణం తేవాలని కొందరు భావిస్తుంటే.. అలాంటి వాళ్ల మీద ఉక్కు పాదం మోపి అణగొట్టేందుకు, శాంతియుత వాతావరణం సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక విధానంలో వెళుతుందన్నారు. సినిమా డైలాగులు సినిమాకే పరిమితం చేయాలని సూచించారు. నిజజీవితంలో మాట్లాడకూడని మాటలు మాట్లాడుతున్న వ్యక్తులను, బయట ప్రపంచంలో విద్వేషాగ్నులు రగులుస్తున్న వ్యక్తలను రాజకీయాలో ఉండకూడదని, వారిని రాజకీయాల నుండి బహిష్కరించేలా రాష్ట్ర ప్రజలందరూ తీర్మానం చేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

**ప్రజలకు అందుబాటులో ఉండేలా రుషికొండ ప్యాలెస్ పై త్వరలో నిర్ణయం.....**

గతంలో ఉన్న పర్యాటక రిసార్ట్ ల స్థానంలో గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ నిర్మాణం చేపట్టడం వల్ల రాష్ట్ర పర్యాటక శాఖకు వచ్చే ఆదాయం కోల్పోయామన్నారు. ప్రస్తుతం ప్యాలెస్ మెయింటెనెన్స్ ను విపరీత ఖర్చవుతోందన్నారు. దాన్ని అప్పు చేసి కట్టాల్సి పరిస్థితి దాపురించిందన్నారు. దాన్ని ప్రజలకు ఉపయోగపడేలా సీఎం ఆలోచిస్తున్నారని త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# యువత పోరు విజయవంతం

**నిరుద్యోగ యువతీ యువకులకు, నిరుద్యోగ భృతి రూ 3000, తక్షణమే అమలు చేయాలి**

**జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్చుకోలేకపోతున్న కూటమి ప్రభుత్వం.**

**పోడూరు జూన్ 23 మనం న్యూస్ :** నిరుద్యో యువతీ యువకులకు గడిచిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, అంతేకాకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ కూడా చేసి ఫీజు బకాయిలు చెల్లించాలని ఆచంట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం.కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో భారీ ఎత్తున నిరసనలను తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ఆదేశాలు ప్రకారం,మాజీ గృహ నిర్మాణ శాఖామంత్రి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు పిలుపుమేరకు ఆచంట నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపీ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి భీమవరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా నిరుద్యోగ యువతీ యువకులను ఘోరంగా మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన చేయకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ కాలాన్ని వెల్లదీస్తున్నారని తెలియజేశారు.మరీ ముఖ్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ రచించిన రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ వైయస్సార్సిపి నాయకులను అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయించి కక్ష తీర్చుకుంటున్నారు,తప్పితే తప్ప రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయటం లేదని ఇది నీచమైన హేయమైన చర్య అని విమర్శించారు.మాజీ



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా ఆయనకు వస్తున్న ప్రజా ఆదరణ చూసి కూటమి ప్రభుత్వం ఓర్చుకోలేక ఏదో ఒక సమస్య సృష్టించి ఆయన పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే అరచేతితో సూర్యుడిని ఎలా అయితే అడ్డుకోలేరో వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలు కూడా అదే విధంగా అడ్డుకోలేరని తెలియజేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనలను,అక్రమాలను, అన్యాయాలను,కట్టిపెట్టి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగ అధ్యక్షులు గొట్టుముక్కల సునీల్ వర్మ, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తమనంపూడి సూర్య వెంకట గణేష్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పెనుగొండ ఎంపీపీ పోతినిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రారావు, మండల కన్వీనర్లు జక్కం చెట్టి చంటి, పిల్లి నాగన్న, గుబ్బల వీరబ్రహ్మం, కర్రీ వేణుబాబు, పలివెల శ్రీను రత్నకుమార్, గొట్టుముక్కల ఏసురత్నం, దొంగ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, నాగార్జున తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగాతలారి జన్మదినవేడుకలు





**గొల్లప్రోలు జూన్23 మనం న్యూస్ :** జనసేన పార్టీ వీర విధేయుడు నిరంతర శ్రామికుడు తలారి శ్రీనివాసు 35వ పుట్టినరోజు వేడుకలు గొల్లప్రోలు ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా స్థానిక జనసేన పార్టీ నాయకుడు మామిడాలసూరిబాబు గో డాన్స్ లో జరుపుకుంటున్నజన్మదిన వేడుకలకు సీనియర్ జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సాయంత్రం 7 గంటలకు జనసైనికులతో కేక్ కట్ చేసి తలారి ఆత్మీయతను పంచుకున్నారు తలారి శ్రీనివాసరావు బర్త్డేకేకు జన సైనికులకుఆత్మీయతగా ఒకరికొకరు తినిపించుకుంటూ సంఘీభావం తెలిపారు. అనంతరంతలారి శ్రీనివాస రావు ఏర్పాటుచేసిన విందుకు పలువురు సీనియర్ నాయకులు జ్యోతుల శ్రీనివాసు బస్సాచిట్టిబాబు కడారి తమ్మయ్య నాయుడు మామిడాల సూరిబాబు అక్కిరెడ్డి శ్రీనివాసు పేకేటి సుబ్బు దండు వీరబాబు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బలిరెడ్డి గంగ బాబు బుడంకాయల దొరబాబు చెల్లి బోయిన సతీషు మొగిలి రామ్మూర్తి కొసిరెడ్డి రామకృష్ణ పర్ల రాజా గొల్లపల్లి తేజ ఆగంటి ప్రభాకర్ గొల్లప్రోలు మండలం బత్తుల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండలరావు అని శెట్టి సూరిబాబు తదితర కూటమినేతలు కార్యకర్తలు తలారి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు..

# సుపరిపాలనలో తొలి అడుగు

**పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల**

**ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు.**



**జగ్గంపేట,/ అమరావతి, జూన్ 23, మనం న్యూస్.** కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా అమరావతిలో గల సచివాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు తోపాటు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దందాల్లేవు.. దౌర్జన్యాల్లేవు.. బెదిరింపుల్లేవు.. వేధింపుల్లేవు.. పథకాల్లో కోతల్లేవు.. మండు వేసవి లోనూ విద్యుత్ కోతల్లేవు.. పథకాలపై సొంత ప్రచార యావ లేదు.. ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు.. ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం.. ఐదేళ్ల విధ్వ ంసానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టాలని... అభివృద్ధిలో పరుగులు తీయించాలని.. సుపరి పాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. ఈ నేప థ్యంలో ఏడాది పాలన పండగల సాగిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

# పోడూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ గోపి మూర్తి




**పోడూరు జూన్ 23 మనం న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి గోపి మూర్తి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసనమండలికి ఉపాధ్యాయులు పంపించిన సందర్భంగా కృతజ్ఞతా భావంతో ఎమ్మెల్సీ బి గోపి మూర్తి సోమవారం పోడూరు మండలంలోని 11 ఉన్నత పాఠశాలల్లో పర్యటించి ఉపాధ్యాయులకు తన కృతజ్ఞతలు తెలియజేసి తగనంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పరు సమస్యల గురించిఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బి గోపి మూర్తి మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని,అలాగే హై స్కూల్స్ ను ప్లస్ పాఠశాలలను కూడా ప్రభుత్వం బలవపేతం చేసి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.మరీ ముఖ్యంగా బదిలీ అయినా ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి ఆలస్యం కాకుండా జీతాలు చెల్లించాలని అంత మాత్రమే కాకుండా ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డీఏలను,పిఎఫ్ లోన్లను,తక్షణమే విడుదల చేసి 12వ పి ఆర్ సి ని ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి రాజశేఖర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు క్షేమమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మనం

మంగళవారం 24 - 06 - 2025

# ఏలూరు అభివృద్ధి పథం.. అదే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లక్ష్యం


**ప్రతిక్షణం.. ప్రతి అడుగు ప్రజల కోసం.. ప్రగతి కోసం అంటున్న ఎంపీ మహేష్ కుమార్.**

**ఏడాదిలోనే ప్రగతికి బాటలు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

**గత ప్రజా ప్రతినిధులను మరిపించేలా పాలన సాగిస్తున్నారంటూ కొనియాడుతున్న ప్రజలు..**







**ఏలూరు, జూన్ 23,మనం బ్యూరో :** గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆదరించి బలహీన వర్గానికి చెందిన యువకుడైన పుట్టా మహేష్ కుమార్ ను చట్టసభకు పంపించి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం చరిత్రను తిరగరాసే అవకాశం కల్పించారు. పుట్టా మహేష్ కుమార్ ను తమ వాడిగా అక్కున చేర్చుకున్న ప్రజలు ఆశీర్వదించి భారీ 1,81,857 ఓట్ల మెజార్టీతో ఎంపీగా గెలిపించారు. పార్లమెంటు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఎవరికి ఇవ్వని అవకాశం ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చి ఆదరణ చూపించారు. ఇక్కడి ప్రజలు కేవలం ఓటు మాత్రమే కాదు వారి విశ్వాసం, మద్దతు, ప్రేమ, ఆశీర్వాదం కురిపించారు. తనపై ఉంచిన నమ్మకానికి విలువనిచ్చేలా నిరంతరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యాన్ని కర్తవ్యంగా భావించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శ్రమిస్తున్నారు. రానున్న నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్ష మేరకు మరెన్నో అభివృద్ధి మైలురాళ్లు అధిగమించడం కోసం ముందుకు సాగుతున్నారు. ప్రతి క్షణం, ప్రతి అడుగూ, ప్రజల కోసం, ప్రగతి కోసం పరితపించే వ్యక్తి తమ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కావడం పట్ల పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు..

**పొగాకు రైతులకు వెన్ను దన్ను....**

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన మరుక్షణం మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సునిల్ బర్త్వల్ ను కలిసి పొగాకు రైతుల సమస్యలు వివరించారు. నిబంధనలు సడలించి పంట ఉత్పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి వల్ల వర్జీనియా పొగాకు రైతులకు రూ.110 కోట్ల లబ్ది చేకూరింది.

**కొల్లేరు ప్రాంత వాసులకు ఊరట..**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా కొల్లేరు సమస్య పరిష్కారం సుప్రీంకోర్టును ఆశ్రయించడం కోసం కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ న్యాయ నిపుణులతో దిల్లీ వేదికగా చర్చించారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కలిసి కొల్లేరు ప్రాంత ప్రజల సమస్య పరిష్కరించాలని విన్నవించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో పాటు కలిసి కొల్లేరు సమస్య వివరించారు. కొల్లేరు ప్రజల పక్షాన లోక్ సభలో గళం వినిపించి సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం సారధ్యంలో జిల్లా ప్రతినిధుల సహకారంతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన కృషి ఫలితంగా కొల్లేరు ప్రజలకు ఊరట కలిగింది. చివరకు సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ మూడు రోజుల పర్యటనకు రావడంలో ఎంపీ ముఖ్యభూమిక పోషించారు.

**"మహేష్ అన్న కానుక".. నిరంతర ప్రక్రియగా.**

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగే వివాహాలు, పుట్టినరోజు వేడుకలు, నూతన వస్త్ర బహూకరణ వంటి శుభకార్యాలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన సొంత నిధులతో "మహేష్ అన్న కానుక" అందజేస్తున్నారు. తాను లేని సమయంలో కార్యాలయం నుంచి ప్రతినిధులను పంపించి, కానుక అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. దీన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నారు.

**బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు..**

ఏలూరు పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల్లో నెలకొన్న సమస్యల నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారుల పరిధిలో సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, కల్వర్టు పనులు తక్షణమే చేపట్టి ప్రమాదాల నివారణకు నిధులు మంజూరు చేయాలని రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ కు విన్నవించారు. అనంతరం కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గట్కారీని కలిసి జాతీయ రహదారుల సమస్యలు వివరించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో గుండుగొలను సమీపంలో గరుడా హొటల్ వద్ద వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది..

**ల్యాబ్ పరికరాలు సమకూర్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

ఏలూరు పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల సందర్శన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సైన్స్ ల్యాబ్ పరికరాల కొరత ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి వచ్చింది. తక్షణం స్పందించిన ఆయన ఎంపీ నిధుల నుంచి రూ.2 కోట్లతో మొదటి విడతగా ఎంపిక చేసిన 50 ఉన్నత పాఠశాలలకు.. ఒక్కో పాఠశాలకు రూ.4 లక్షల విలువైన ల్యాబ్ పరికరాలను పంపిణీ చేశారు. ఒక్కో పాఠశాలకు ఇచ్చిన కిట్లల్లో 250 భౌతిక, రసాయన, గణిత, సామాజిక శాస్త్రాల ల్యాబ్ పరికరాలు సమకూర్చారు. తద్వారా విద్యార్థులు ప్రయోగాలు వివిధ విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తి పెంచుకుని, భవిష్యత్తును విజ్ఞానపరంగా బాటలు వేసుకునేందుకు వీలు కల్పించారు.

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో సమస్యల పరిష్కారం..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చింతలపూడి మండలం ప్రగడవరంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తక్షణం స్పందించి ప్రగడవరంలో తాగునీటి పైపులైన్, యుద్ధ ప్రాతిపదికన కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

**ఎంపీ నిధులతో పోలీస్ విశ్రాంతి బ్యారక్ నిర్మాణం..**

ఏలూరు పట్టణం 32వ డివిజన్ పరిధిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 64.08 లక్షలు ఎంపీ నిధులతో చేపడుతున్న పోలీస్ విశ్రాంతి మహిళ, పురుషుల బ్యారక్ నూతన భవన నిర్మాణానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఇటీవల శంకుస్థాపన చేశారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎంపీ చొరవతో రహదారికి మోక్షం..**

తెలంగాణ - ఆంధ్ర సరిహద్దు వేలేరుపాడు నుంచి లంకాలపల్లి వరకు 37 కిలోమీటర్ల పొడవునా ప్రధాన రహదారి రాళ్లు లేచి మోకాళ్ళ లోతు గుంతలతో ప్రజలు ఐదేళ్లపాటు ప్రత్యక్ష నరకం అనుభవించారు. వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడ్డారు. కుక్కునూరు మండలానికి చెందిన నాయకులు, ప్రజల విజ్ఞప్తి మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారు తక్షణం స్పందించారు. రహదారిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి రూ.34.50 కోట్లు విడుదల చేయించి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఫలితంగా అధ్వానంగా ఉన్న రహదారికి మోక్షం లభించింది.

**ఎంపీ నిధులతో భోజన శాల నిర్మాణం..**

దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పనవీడు ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన సత్రం, అన్న కాంటీన్ నిర్మాణం చేయడానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దేవాలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి అంచనాలు రూపొందించమని ఆదేశించారు. అధికారులు సమర్పించిన అంచనాల నివేదిక ప్రకారం అన్నదాన సత్రం నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు హామీ ఇవ్వడం జరిగింది.

**గ్రంథాలయ భవనం నిర్మాణానికి హామీ..**

ఏలూరు కొత్త బస్టాండ్ సెంటర్ సమీపంలోని జిల్లా గ్రంథాలయం భవనం శిధిలావస్థకు చేరుకుందని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తక్షణం స్పందించి స్వయంగా సందర్శించారు. పాఠకులు, ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రంథాలయ అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

**నాయి బ్రాహ్మణ సామాజిక భవనం నిర్మాణానికి స్థల సేకరణ..**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో నాయిబ్రాహ్మణ సేవ సంఘం సామాజిక భవన నిర్మాణ నిమిత్తం ఎంపీ నిధుల మంజూరుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. నిర్మాణానికి అవసరమైన స్థల సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ తక్షణం స్పందించి త్వరగా స్థల సేకరణ పూర్తి చేయాలని తహశీల్దార్ ను ఆదేశించారు. స్థల సేకరణ అనంతరం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

**బాదితులకు ఆపన్న హస్తం..**

ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏడాది కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 149 మందికి రూ.1.67 కోట్ల పైచిలుకు ఆర్థిక సహాయం అందించారు. అత్యవసర సమయాల్లో చికిత్స చేయించుకున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక తోడ్పాటు అందించారు.

**పోలవరం ప్రాజెక్టుపై ఎంపీ ఫోకస్:**

ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిర్వాహకం వల్ల మందగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు ఆదేశాలతో పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతపై ఎంపీ మహేష్ కుమార్ లోక్ సభలో తన గళం వినిపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12,500 కోట్లు మంజూరు కావడంలో ఎంపీ మహేష్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

**వందే భారత్ రైలు ఏలూరులో ఆగింది.**

విశాఖపట్నం, సికింద్రాబాద్ నడుమ ఏలూరు మీదుగా రాకపోకలు సాగిస్తున్న వందే భారత్ రైలుకు ఏలూరు రైల్వే స్టేషన్ లో హాల్ట్ లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తికి గురయ్యారు. ఏలూరు నుంచి విశాఖపట్నం, సికింద్రాబాద్ వందే భారత్ రైలులో ప్రయాణించాలనే ఏలూరు జిల్లా ప్రజల కలను ఎంపీ మహేష్ కుమార్ సహకారం చేశారు. ఎంపీ కృషితో ఏలూరు రైల్వేస్టేషన్లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు హాల్టు అనుమతి లభించింది.

**యువతకు ఎంపీ మహేష్ కుమార్ బాసట:**

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యువతకు బాసటగా నిలిచారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఏలూరులో భారీ జాబ్ మేళా నిర్వహించారు. విద్యార్హత, నైపుణ్యాలు కలిగిన యువతకు కార్పొరేట్ సంస్థలు, ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడేందుకు ఎంపీ చేయూతనందించారు. అలాగే జూలై 14న మెగా జాబ్ మేళా నిర్వహించి మరికొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.

**వరద బాధితులకు ఎంపీ సాయం:**

సెప్టెంబర్ నెలలో భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితులకు ఎంపీ మహేష్ కుమార్ తన వంతు ఆర్థిక తోడ్పాటు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో ముందుకు వచ్చిన ఎంపీ మహేష్ కుమార్ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్కు అందజేశారు.

**రూ. 1000 కోట్లతో 12 రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి పరిపాలన ఆమోదం..**

రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి తలెత్తే ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 16 రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంపీ విన్నపానికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం రూ. 1000 కోట్లతో చేపట్టే 12 రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ఇటీవల పరిపాల ఆమోదం తెలిపింది. త్వరలోనే వీటిని నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

## పి ఫోర్ సర్వే పేదవాడిని సుసంపన్నుండి చేయాలన్నదే లక్ష్యం

**ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి ఏడాదికి 90000 ఖర్చు చేస్తున్న**

**మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పెనుమంట్ర జూన్ 23 మనం న్యూస్ :** దారిద్ర రేఖకు దిగువనున్న పేదవారిని పి ఫోర్ సర్వే ద్వారా సంపన్నున్ని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఉదయం పెనుమంట్ర మండలం కొయ్యేటిపాడు లో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. పేదవారికి ఉద్యోగ ఉపాధి ద్వారా ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పు చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్నామని అన్నారు.2024 ఏప్రిల్ 2025 మార్చి వరకు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అడ్వాన్స్ తెచ్చి కూటమిని ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టివేశారని అన్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి ఆర్థిక వృద్ధి పెరిగి ప్రభుత్వం నడిపిస్తామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు ప్రజలకు తెలపాల్సిన అవసరం మాపై ఉందని అన్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తుందని నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టిందని అన్నారు ఒక్కొక్క విద్యార్థికి 90 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సూపర్ ఫైన్ సన్న బియ్యాన్ని వండడం జరుగుతుందన్నారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర నాణ్యమైన విద్యాసామగ్రి అందజేశామని చెప్పారు క్వాలిఫైడ్ టీచర్లచే ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని మారుతున్న ప్రపంచ విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని కరికులం మారుస్తున్నామని చెప్పారు ప్రజలకు అభివృద్ధి సంక్షేమంతో పాటు వైద్యం, విద్య ప్రాధాన్యతీస్తూ విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రీ మునిరెడ్డి మాజీ జెడ్పిటిసి సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి మాజీ ఎంపీటీసీ కర్రీ ఈశ్వర్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తి బామిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుతరామిరెడ్డి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు, ఇందుకూరి వెంకట నరసింహ రాజు, తేతలి వెంకటరామారెడ్డి మండల తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

## కబడ్డీ అండర్ 18 కు ఉప్పాడ యువకుడు ఎంపిక



**యు.కొత్తపల్లి జూన్ 23 (మనం న్యూస్) :** కబాడీ అండర్ 18 జాతీయస్థాయికు ఉప్పాడ గ్రామ పరిధిలో ఉన్న కొత్తపేట కు చెందిన పల్లేటి లక్ష్మీనారాయణ ఎంపికైనట్లు సోమవారం తెలిపారు. ఉప్పాడ కొత్తపల్లి హైస్కూల్లో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి ప్రస్తుతం కాకినాడ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న పల్లెటి లక్ష్మీనారాయణ నేషనల్ అండర్ 18 కబాడీ క్రీడకి ఎంపిక అవడంతో ఉప్పాడ గ్రామానికి, హై స్కూలుకు మంచి పేరు వస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. చదువుతోపాటు లక్ష్మీనారాయణ కబాడీ పై ఆసక్తి చూపుతూ ఉండేవాడిని ప్రతిరోజు, ఉదయం సాయంత్రం గ్రౌండ్లో కబాడీ క్రీడపై సాధన చేస్తూ ఉండడంతో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, రాణిస్తూ ఇప్పుడు జాతీయస్థాయిలో ఎంపికై ఈనెల 28 నుండి జులై ఒకటో తేదీ వరకు ఉత్తరాఖండ్లో నిర్వహించు జాతీయస్థాయి కబాడీ పోటీల్లో ఆడుతున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి కబాడీ పోటీల్లో పాల్గొనడంతో తోటి స్నేహితులు, హై స్కూల్ విద్యార్థులు తదితరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేసింది

**పోడూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కొర్రపాటి వీరస్వామి.**

**మూడు పార్టీల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు జగన్ పథకాలునే కొనసాగిస్తున్నారు.**

**పెట్టుబడి సాయం లేక అల్లాడిపోతున్న రైతులు.**



**పోడూరు జూన్ 23 మనం న్యూస్ :** ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న, ఒడ్డుకు చేరుకున్నాక బోడి మల్లన్న అన్న సామెత చందంగా ఉంటుంది చంద్రబాబు తీరు అని పోడూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కొర్రపాటి వీరాస్వామి విమర్శించారు.ఆయన సోమవారం పెనుమాదం గ్రామంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై పలు విమర్శలు చేశారు.ఈ సందర్భంగా పోడూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కొర్రపాటి వీరాస్వామి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నాయకులు చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ అధికారం కోసం నోటికి వచ్చిన హామీనెల్ల ప్రజలకు ఇచ్చి తీరా గదినెక్కాక వాటిని గాలికి వదిలేసి ఒకాయన టీవీలకి ఇంటర్వ్యూలు ఇచ్చుకుంటు, మరో కాయన సనాతన ధర్మం అంటూ, ఇంకో కాయన రెడ్డు బుక్కు రాజ్యాంగం అంటూ ఈ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేస్తున్నారని విమర్శించారు.నేడు రాష్ట్రంలో ప్రజలు పలుచోట్ల మాట్లాడుతూ పాడి ఆవు లాంటి జగన్మోహన్ రెడ్డిని పారదోలి, పాలు ఇవ్వని గొడ్డు ఆవులాంటి చంద్రబాబును నమ్ముకుని తీవ్రంగా నష్టపోయి మోసపోయామని గుండెలు బాదుకుంటున్నారని అన్నారు.నిరుద్యోగ భృతి ఇస్తామని యువతి యువకులను మోసం చేశారని, ఉద్యోగాలు కల్పన లేకుండా కాలం వెళ్లదీస్తున్న కూటమి ప్రభుత్వం పాలన చూస్తుంటే అసహ్యం వేస్తుందని అన్నారు. మరియు ముఖ్యంగా గత మే నెలలో దాల్వా పంటకు సంబంధించి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు విక్రయించిన ధాన్యానికి 45 రోజులు గడుస్తున్న ఇంకా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాక నేడు రైతులు కనీసం నారుమడులు వేయడానికి కూడా పెట్టుబడి సాయం లేకుండా అన్నమో రామచంద్రా మా బాధలు ఎవరికి చెప్పుకోమంటూ వారు బాధపడుతున్న తీరుని చూస్తుంటే రైతులపై జాలి వేస్తుందని అన్నారు. చంద్రబాబు అంటే మోసానికి గ్యారెంటీ అని చంద్రబాబు నాయుడు చేతిలో మరొక్కసారి మోసపోయామని నేడు రైతులు తెలుసుకున్నారని విమర్శించారు.నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జూన్ నెల వచ్చిందంటే పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పేరుతో 13,500 జమ చేసే వారిని, అలాంటిది చంద్రబాబు నాయుడు గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో రైతులకు వేస్తానన్న పెట్టుబడి సాయం 20 వేల రూపాయల హామీ ఏమైందని ఆ హామీని వెంటనే అమలు చేయాలనిడిమాండ్ చేస్తున్నామన్నారు. రెడ్ బుక్కు రాజ్యాంగం పేరుతో వైయస్సార్సీపి నాయకులు పై అక్రమ కేసులు బనాయించి కక్ష తీర్చుకోవడం తదనంతరం ఆనందించడం తప్పితే, ఈ చంద్రబాబు నాయుడుకి పరిపాలన చేతకాదని దానికి ఉదాహరణ నాడు రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన పథకాలనే చంద్రబాబు నాయుడు అమలు చేశారని, మరలా రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలనే చంద్రబాబు నాయుడు పేర్లు మార్చి అమలు చేస్తానని హామీలు ఇచ్చారు తప్పితే చంద్రబాబు నాయుడుకి సొంత ఆలోచనలు ఉండవని,అన్నారు.అయ్యా భారీ నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు జగన్మోహన్ రెడ్డి ఫేక్ ముఖ్యమంత్రి అయితే మరి ఆయన అమలు చేసిన పథకాలనే మీ మూడు పార్టీల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎందుకు అమలు చేస్తున్నాడని దీనికి మీరు సమాధానం చెప్పాలని అన్నారు. అలాగే మీ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు అయ్యేలా చేసి అమాయకపు రైతులను ఆదుకోవాలని కోరుతున్నామని అన్నారు.

## అర్జీదారుల సమస్యలను నాణ్యత తో పరిష్కరించాలి

**జిల్లా రెవిన్యూ అధికారి రాజ కుమారి**



**అమలాపురం జూన్ 23: మనం ప్రతినిధి :** ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమానికి విచ్చేసే అర్జీదా రుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ క్రియాత్మకంగా తగు పరిష్కార మార్గాలు నాణ్యతతో చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి అధికారు లకు సూచించారు. సోమ వారం స్థానిక కలెక్టరే ట్లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్య క్రమంలో సుమారు 242 అర్జీలు వివిధ సమస్యల పై అర్జీదారుల నుండి డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వర రావు, సర్వే ఏడి. కె ప్రభాకర్ డిఎండిఓ రాజేశ్వరరా వులుస్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్ని శాఖల అధికారులకు సూచించా రు. పీజీఆర్ఎస్ లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులో గా పరిష్కారం చూపాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాదన్నారు. అర్జీ దారుల సమస్యను అధికారులు ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని అర్జీదారుల లో కలిగించాలన్నారు. అర్హతను పరిశించాలని, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు. పరి ష్కారమైన అర్జీదారుల తో ఐవీఆర్ఎస్ ద్వారా ఉన్నతాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలు సుకోవడం జరుగు తుందన్నారు. ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి లో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదా రుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి పరిష్కారం ఉండాలన్నారు. గడువు లోగా పరిష్కరించాల్సిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు స్వీకరించిన అర్జీ మరల ఓపెన్ కాకుండా సకా లంలో పూర్తిగా విచారించి నిబంధనలకు లోబడి తగు పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో నాణ్యత తో చూపి రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్య లు తీసుకోవాలని ఆదేశిం చారు. మానవసేవయే మాధవ సేవగా భావించి ప్రతి అధికారి మంచి ఆలోచన దృక్పథంతో ప్రజలకు సేవాభావంతో మేలు చేకూర్చాలన్నారు. ప్రతి అధికారి తమ వద్ద కు వచ్చిన ప్రతి సమస్యపై లోతైన విచారణ, ఆలోచ న చేసి శాశ్వత ప్రాతిపది కన ఆ యొక్క సమస్యల కు పరిష్కార మార్గాలు దూరదృష్టితో చూపాలని స్పష్టం చేశారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహి స్తూ ప్రతివారం ముఖ్య మంత్రివర్యులు పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కార సరళపై సమీక్షించడం జరుగుతుందని కావున అధికారులు పి జి ఆర్ ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో సమస్యలకు తగు పరిష్కార మార్గాలు పూర్తిగా చూపాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి బో సుబాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ ,సాంఘిక సంక్షేమ శాఖ జీడి పి జ్యోతిలక్ష్మి దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర వివిధ శాఖలకు చెందిన అధి కారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ద్విశత కవి సమ్మేళనంలో బాలార్జునకు ఘన సత్కారం





**అమలాపురం జూన్ 23 మనం ప్రతినిధి :** పిఠాపురం మహారాజా కళాశాల కాకినాడలో శ్రీ శ్రీ కళా వేదిక నిర్వహించిన జాతీయ ద్విశత కవి సమ్మేళనంలో కవి వ్యాఖ్యాత ప్రశంసా పత్రాల రచయిత తెలుగు భాష ఉపాధ్యాయుడు శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలార్జున సత్యనారాయణ మాకే ను ఘనంగా సత్కరించారు .శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షులు జి. ఈశ్వరి భూషణం మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారధి బాలార్జునను అభినందన జ్ఞాపిక ప్రశంసా పత్రం అందించి దుశ్శాలలతో గజమాలతో ఘనంగా సత్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కవులు కళాకారులచే కవితాలాపనలు జరిగాయి. తెలుగు భాషా అభ్యున్నతికి తెలుగు భాషా వికాసానికి ఉపాధ్యాయుడు గానే కాకుండా కవిగా వక్తగా వ్యాఖ్యాతగా ప్రశంసాపత్రాల రచయితగా అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదికలో చేస్తున్న సేవలకు ఈ సత్కారం లభించిందని కవి బాలార్జున తెలియజేశారు.సాహితీ సేవలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున నిరంతరం ప్రతిభను ప్రోత్సహిస్తున్న సీఈవో కత్తిమండ ప్రతాప్ కు బాలార్జున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలార్జునకు పలువురు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## హైస్కూల్లో రేకుల షెడ్డు ఏర్పాటు



**యు. కొత్తపల్లి జూన్ 23 (మనం న్యూస్) :** కొండేవరం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సైకిల్ పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా రేకుల షెడ్డు నిర్మించినట్లు సూరిబాబు, వెలుగుల అప్పలరాజు తెలిపారు సోమవారం సైకిల్ రేకుల షెడ్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు రేకుల షెడ్ నిర్మాణానికి జనసేన నాయకులు గాది కొండబాబు, గోపి, బర్రె బుజ్జి, పాఠశాల చైర్మన్ వేమగిరి రాంబాబు, ఉపాధ్యాయులు సహకరించారని తెలిపారు 25 సంవత్సరాల నాటి కళ ఈరోజుకి నెరవేరిందని తెలిపారు రేకుల షెడ్ నిర్మాణం చేపట్టినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వరుణ్ అభినందించారు

## భాద్యతలు స్వీకరించిన తహసీల్దార్



**కాట్రేనికోన జూన్ 23 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలం నూతన తహసీల్దార్ గా ఎం వి సుబ్బలక్ష్మి సోమవారం భాద్యతలు స్వీకరించారు. ముమ్మిడివరం నుండి బదిలీ పై ఇక్కడ కు రావడం జరిగింది.ఇక్కడ పనిచేసిన సునీల్ కుమార్ మామిడి కుదురు మండలానికి బదిలీ అయ్యారు

## చెందుర్తిలో పంటకాలువలు పూడికతీతలు ప్రారంభించిన మర్రెడ్డి



**గొల్లప్రోలు జూన్ 23 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తి రైతుల పంట కాలువలుపూడిక తీతలకు సోమవారం పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డిశ్రీనివాసరావు కొబ్బ రికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్ ఇలా ప్రసంగించారు గత వైసిపి ప్రభుత్వం ప్రజలను రైతులను అన్ని విధాల మోసం చేసిందన్నారు5 సంవత్సరాల పాటుఅధికారంలో ఉండి రైతు సమస్యలను పట్టించుకోలేదన్నారు రైతుల పొలాలకు సాగునీరు అందిం చే పంట కాలువలు పిచ్చి మొక్కలతో దట్టమైన అడవిని తలపిస్తున్నాయని పిఠాపురంఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరా వు వ్యాఖ్యానించారుకూటమి ప్రభు త్వం అధికారం చేపట్టిన నాటినుండి పిఠాపురం నియోజకవర్గంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను వెచ్చించి అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తుందన్నారు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రజలకు రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ నాయకుడుపినక వెంకట్రావు పి నక దుర్గారావు జనసేన కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# 94.44 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్ట్ అభివృద్ధి

- ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ
- జూన్ 26న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన
-మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, కేంద్రం ద్వారా రాష్ట్ర పర్యాటకానికి వచ్చిన నిధులు, యోగాంధ్ర-2025 విజయం, తమిళనాడు మురగన్ సదస్సు, తాజా రాజకీయ అంశాలు, సినిమా పాలసీ తదితర అంశాలపై కూలంకషంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో కేంద్రం ద్వారా దాదాపు రూ.375 కోట్ల విలువైన పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు పట్టుదల, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీల సంపూర్ణ సాయంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు సాకారమయిందన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. తద్వారా ఏటా దాదాపు 15-20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని, తద్వారా 8వేల మందికి పైగా ఉపాధి కలిగి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రత్యామ్నాయం ఒక్కటే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు శ్రీ రామ రక్ష

## ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడ శ్రీనివాస్




**రాజమహేంద్రవరం, జూన్ 23, మనం న్యూస్ :** ప్రత్యామ్నాయం ఒక్కటే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు శ్రీ రామ రక్ష అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు. జూన్ 21 వ తేదిన ప్రపంచ యోగా దినం ను కూడా రాజకీయ క్రీడలో బాగం చేసుకుని అత్యంత ఖరీదైనదిగా యోగా ఆరోగ్య సూత్రాన్ని మార్చిన ఘనత మోదీకే దక్కుతుంది .జూన్ 21 కు సుమారు 10 రోజులు ముందుగా విశాఖపట్నం కేంద్రంగా మోదీ పర్యాటన మేరకు బారిగా ప్రచార హంగామా సృష్టించారు . ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది లేకుండా అందరిని ముందుగా విశాఖ తరలించి పాలనను గాలికి వదిలేశారు . యోగా దే కు సంబంది మోదీ సర్కార్ ప్రజా ప్రయోజనం చెప్పగలదా ! జూన్ 18 వ తేది నుండి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థల నుండి అధికారికంగా బస్సులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని విద్యార్థులను , కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేసారు . స్కూళ్లకు, కాలేజీ లకు సొంత రవాణాలో విద్యార్థుల తల్లి దండ్రులు ఏర్పాట్లు చేసుకోవటం ఎంత కష్టమైనదో చంద్రబాబు కూటమి ఆలోచించిందా ! ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళు, కాలేజీలు ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బస్సు రవాణా సొమ్ములు వసూలు చేసారు . అలాంటప్పుడు మోదీ రాజకీయ ప్రచారానికి బస్సులు మళ్లీస్తే 18 వ తేది నుండి 21 వ తేది వరకు విద్యార్థుల ప్రైవేట్ రవాణాకు ఛార్జిల బారం ఎవరు బరాయిస్తారు. అమ్మ వడి పేరుతో పడిన సొమ్ములను ఈ రకంగా దోచుకోవడం ప్రభుత్వానికి మంచి పరిణామాలు కావు. యోగా దినోత్సవం వంటి పేర్లుతో మోదీ సర్కార్ కాల యాపన పాలనతో 5 ఏళ్లు మమా అనిపిస్తు ప్రజల దృష్టి మళ్లీస్తుంది . నిజంగా మోదీ సర్కార్ కు చిత్తశుద్ధి వుంటే మానవ హక్కుల దినోత్సవం , మహిళా భద్రత వారోత్సవం, పౌష్టిక ఆహార భద్రతా రోజులు, సుపరిపాలన దినం వంటి అధికారిక దినోత్సవాలని నిర్వహించాలి . ఆ సత్తా మోదీ సర్కార్ , చంద్రబాబు కూటమి లకు వుందా ! ఖరీదైన యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని కొట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ఖజానాకు నష్టం చేకూర్చారు . మోదీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన ప్రతిసారి ఆంధ్ర రాష్ట్రానికి ఇప్పకటికి సుమారు 2000 కోట్లు వృధా అయ్యి వుంటుందని , ప్రధాని మోదీ కారణంగా రాష్ట్రానికి ఒరిగింది ఏమి ఉండటం లేదు . మోదీ ప్రచార ఆర్బటాలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి మిగిలేది అప్పులు. మోదీకి మాత్రం ఖరీదైన ప్రచారాలు మిగులుతున్నాయి . విశాఖ లో నిర్వహించిన యోగా దినోత్సవానికి విచ్చేసిన మోదీ రాష్ట్ర రాజధానిగా పేర్కొంటున్న అమరావతి లో కాకుండా విశాఖలో ఎందుకు నిర్వహించారో చెప్పగలరా ! మోదీకి యోగా పై నిజంగా చిత్తశుద్ధి వుంటే అర్హత గల యోగా పట్టభద్రులకు ఆ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదర్శాన్ని నిరూపించుకోవాలి . ప్రచారం మొత్తం యోగా దినోత్సవం ముసుగులో జరిపి అంతర్గతంగా జరిగింది మొత్తం కార్పొరేట్ వ్యాపారం అని గుసగుసలు వినిపిస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు .

ఇలాంటి దురదృష్ట పరిస్థితులు బహుసా

ఏ రాష్ట్రం లోను వుండక పోవచ్చును . చంద్రబాబు కూటమి కావొచ్చును , అప్పటి జగన్ సర్కార్ కావొచ్చును ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా ఎవరు తన్నుకున్నా మోదీ వద్ద మాత్రం ఇద్దరు విధేయులే నన్నట్లు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను మోదీ కి తాకట్టు పెట్టేస్తున్నారు ..ఆంధ్ర రాష్ట్రం నుండి మాత్రం 25 పార్లమెంట్ సీట్లు మోదీకి పక్కా . ఇలాంటి నర్తనశాల ఎంపి లు తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాల్లో వుంటే ఆ రాష్ట్ర ప్రజలు వారికి రాజకియంగా ఘోరి కట్టే వారు . కార్పొరేట్ మీడియా రూపంలో ఆంధ్రప్రదేశ్ ను దురదృష్టం వెంటాడుతుంది . ఆంధ్ర రాష్ట్రానికి మోదీ సర్కార్ నుండి జరుగుతున్న అన్యాయం ఆంధ్ర రాష్ట్ర కార్పొరేట్ మీడియా కంటికి కనపడక పోవటం బాదాకారం . ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు కూటమి , జగన్ లు పూర్తి స్థాయిలో వేఫల్యం చెందారు . ఆంధ్రప్రదేశ్ ను గుల్ల చేసి ఇక్కడ వనరులను గుజరాత్ కార్పొరేట్స్ కు దోచి పెట్టడమే మోదీ అంతిమ లక్ష్యం . మన ఆంధ్ర రాష్ట్ర ప్రస్తుత పాలకులకు రాష్ట్రం ఏమై పోయినా పరవాలేదు వాళ్ళు , వారి వారసులు ధనికులు గాను, పాలకులు గాను వుంటే చాలును అన్నట్టు కట్టు బానిసలుగా బ్రతికేస్తున్నారు . ప్రస్తుత పాలకులను సమూలంగా భహిష్కరించి ఆ స్థానాలను ఫినాయిల్ తో శుద్ధి చేస్తేనే ఆంధ్రప్రదేశ్ కు అద్భుతమైన భవిష్యత్ ఉంటుంది . పార్లమెంట్ కు ఆంధ్రప్రదేశ్ నుండి దమ్మున్న ఎంపి లను, రాష్ట్ర ప్రతిష్ట కాపాడే వారిని పంపిద్దాం. సిద్దంగా వుండు ఆంధ్రుడా అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , కారుమూరి యుగంధర్ , దుడ్డే త్రినాద్ , వాడపల్లి జ్యోతిష్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , వల్లి శ్రీనివాసరావు , వట్టి శ్రీనివాసరావు, చల్లా సాంబశివరావు, చల్లా వంశీ , మాసా అప్పాయమ్మ , మాసా సుభద్ర , మాసా విజయ్, మాసా రోజా , తదితరులు పాల్గొని యున్నారు.

# జనన మరణాల నమోదు నూరు శాతం జరగాలి

- అత్యంత సరళీకృతంగా ధృవీకరణ పత్రాలను జారీ చేయాలి: కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం జూన్ 23, మనం న్యూస్ : జనన మరణాల నమోదుకు సంబంధించిన అప్లికేషన్లు ఎక్కడా కూడా పెండింగ్ లేకుండా నూరు శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ (%ఖీూాజ%) పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పబ్లిక్ హెల్త్ విభాగాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఎంత మంది ఉద్యోగులు, సిబ్బంది ఉన్నది అడిగి తెలుసుకున్నారు. కాసేపు అర్జీదారులతో మాట్లాడారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. సర్టిఫికెట్ల జారీకి ఎంత సమయం పడుతున్నదో వివరాలు సేకరించారు. డ్యాష్ బోర్డును పరిశీలించి.. పెండింగ్ అప్లికేషన్స్ పై ఆరా తీశారు. 2023లో సవరించిన జనన మరణాల నమోదు చట్టం ప్రకారం అప్డేటెడ్ సిఆర్ఎస్ పోర్టల్ ద్వారా జనన ధృవీకరణ పత్రాల్ని పొందాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. డెత్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి మరణానికి గల కారణాన్ని తప్పక నమోదు చేయాలన్నారు. అత్యంత సరళీకృతంగా ధృవీకరణ పత్రాల జారీకి అధికారులు కృషిచేయాలని సూచించారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బందిపడకూడదని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎంహెచ్ఓ


# విజయవాడలో తొలి స్టోర్ తో ఆంధ్రప్రదేశ్ లో రివర్ తన కార్యకలాపాలు విస్తరించింది

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి సమీపంలో ఉన్న ఈ స్టోర్, ఇండీ, ఉపకరణాలు మరియు వస్తువులను రిటైల్ చేస్తుంది.






**విజయవాడ జూన్ 23( మనం న్యూస్ )** ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీదారు రివర్, ఆంధ్రప్రదేశ్లో తన మూడవ స్టోర్ను విజయవాడలో ప్రారంభించింది. 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో, శ్రీ లక్ష్మీ మొబిలిటీతో కలిసి రివర్ స్టోర్ ఎన్టీఆర్ కాలనీలో ప్రారంభించబడింది. రివర్ స్టోర్ వినియోగదారులకు ఇండి, ఉపకరణాలు మరియు వస్తువులతో సహా అన్ని ఆఫర్ల గురించి ప్రత్యక్ష వీక్షణను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్లో తిరుపతి, విశాఖపట్నం మరియు విజయవాడలలో రివర్కు మూడు స్టోర్లు ఉన్నాయి. విజయవాడ తర్వాత, కంపెనీ తన నాల్గవ స్టోర్ను కాకినాడలో ప్రారంభించాలని యోచిస్తోంది. 2026 నాటికి 100 కి పైగా నగరాల్లో తన ఉనికిని విస్తరించడానికి రివర్ ప్రస్తుతం భారతదేశం అంతటా తన జాతీయ విస్తరణను వేగవంతం చేస్తోంది. బలమైన పాన్-ఇండియా రిటైల్ మరియు సర్వీస్ నెట్వర్క్ను లక్ష్యంగా చేసుకుని కంపెనీ ముఖ్యంగా పశ్చిమ మరియు ఉత్తర భారతదేశంలో తన ఉనికిని పెంచుకుంటోంది. దక్షిణ భారతదేశంలో, రివర్ పాండిచ్చేరి, కాలికట్ మరియు ఇతర ప్రాంతాలలో కొత్త స్టోర్లతో తన విస్తరణను కొనసాగిస్తుంది. కంపెనీ బెంగళూరు, పూణే, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, వెల్లూరు, విశాఖపట్నం మరియు మరిన్నింటిలో 27 స్టోర్లను నిర్వహిస్తోంది. రివర్ స్టోర్ ఎన్టీఆర్ కాలనీలో ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కలిగి ఉంది మరియు నదుల సారాన్ని రేకెత్తించే బ్రాండ్ యొక్క సౌందర్యాన్ని ప్రదర్శించడానికి రూపొందించబడింది. స్టోర్ యొక్క సౌందర్యం యొక్క ప్రధాన భాగంలో ఇండీ రోజువారీ జీవితంలో ఎలా కలిసిపోతుందో చిత్రీకరించే జాగ్రత్తగా రూపొందించబడిన నివాస స్థలం ఉంది. కథనం రివర్ యొక్క నీతికి అనుగుణంగా ఉంటుంది, ప్రజలను వారు ఉన్న స్థానం నుండి వారు ఉండాలనుకునే స్థానానికి తీసుకువెళుతుంది. ఇండీ ధర రు.1,42,999 (ఎక్స్-షోరూమ్, విజయవాడ). కస్టమర్లు టెస్ట్ రైడ్ల కోసం స్టోర్ను సందర్శించవచ్చు, వస్తువులను బ్రౌజ్ చేయవచ్చు లేదా ఇండీని బుక్ చేసుకోవచ్చు. వారు www.riverindie.comలో టెస్ట్ రైడ్లను బుక్ చేసుకోవచ్చు లేదా ఆన్లైన్లో కొనుగోళ్లు చేయవచ్చు. ది రివర్ స్టోర్ ఎన్టీఆర్ కాలనీ నం. 2 52-1/1--5ఎ, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ దగ్గర, ఎన్టీఆర్ కాలనీ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520008 వద్ద ఉంది.



## వివాహాలకు చట్టబద్ధత కల్పించాలని కలెక్టర్ కు వినతి




**అమలాపురం జూన్ 23 మనం ప్రతినిధి :** బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై హరిబాబు,బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు రాంబోధి కాశి ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్సీ లో కలెక్టర్ కు 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం , బౌద్ధులకు/ జైనులకు / సిక్కులకు/ వారి వారీ మత సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నవారికి రిజిస్టర్ ఆఫీస్ లో మ్యారేజ్ రిజిస్టర్ చెయ్యాలని చట్టం ఉంటే, కేవలం , వధూ వరులు తలపై జీలకర్రా/ బెల్లం/ సప్తపది/ ఉన్న ఫొటో ఆధారంగా ఉంటేనే రిజిస్టర్ చేస్తున్నారని, మా బౌద్ధ సంప్రదాయప్రకారం , వధూ వరలు ,అంగీకారం, తల్లిదండ్రుల అంగీకారం తో ,బుద్ధుని త్రిచరణాలు/ పంచశీల / బుద్ధ వందనం ఉచ్చరణతో , పూలదండలు మార్చుకోవడం తో, తల్లీ దండ్రుల ప్రమా ణంతో,వివాహం సంపూర్ణం అవుతుంధని ,పూలదండలు ఉన్న ఫొటో ఆధారంగా 1955 హిందూ వివాహ చట్టం సెక్షన్ 2 ( బి) ప్రకారం బౌద్ధమత సంప్రదాయ పద్ధతిలో జరిగిన వివాహాలను ది బుద్ధిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ వారు జారీచేసిన మ్యారేజ్ సర్టిఫికెట్స్ ను ప్రభుత్వం వారు పరిగణలోకి తీసుకుని బౌద్ధ వివాహాలను రిజిస్టర్ చెయ్యాలని వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు కోలా త్రిమూర్తులు. ములపర్తి సత్యనారాయణ భరత కూమార్ సింహాబోధి సాకా రాజారావు.కవల రమేష్ .వాకపల్లి భీమరావ్. జల్లి రంగరావు, మా టి బి ఎస్ ఐ సంస్థ ద్వారా వివాహనిర్వహణకు శిక్షణ పొందిన పై జాబితా వారు వివాహ ధృవీకరణ పత్రాలను రిజిస్టర్ చేయాలని కోరగా డి ఆర్ ఓ రాజకుమారి స్పందిస్తూ జిల్లా రిజిస్టర్ని పిలిచి, దీనిపై వెంటనే సమగ్ర రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించారనీ మీడియాకు రాంబోది తెలిపారు.

## ఉదయాస్తమాన సేవలు భేష్

- వాసవి క్లబ్స్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు హజరత్తయ్య గుప్తా



గుప్తాను సన్మానిస్తున్న దృశ్యం

**గాంధీనగర్ జూన్ 23 మనం న్యూస్:** శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం రాత్రీ వరకు ఉదయాస్తమాన సేవలు వాసవి జిల్లా 203 అనగా కృష్ణా గుంటూరు రెవిన్యూ జిల్లాల్లో 45 వాసవి క్లబ్స్ నిరంతరాయంగా వివిధ ప్రజోపయోగ సేవలు అభినందనీయం గా చేపట్టాయి అని వాసవి క్లబ్స్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. రెండు రోజుల సేవా కార్యక్రమాల సమీక్ష గాంధీ నగర్ ఆశిష్ ఈవెంట్స్ ఫంక్షన్ హాల్ లో జరుగగా గుప్తా ముఖ్య అతిథిగా హాజరై సేవలందించిన క్లబ్బులను, నాయకులను ప్రశంసిస్తూ ప్రోత్సాహాన్ని అందించారు. ప్రతి క్లబ్ ఆయా ప్రాంతాలలో బదులు, గుడులలో 1000 లీటర్ల కెపాసిటీ తగ్గని శాశ్వత ప్రాతిపదికన వాటర్ ట్యాంక్ లు, గ్రామ శివార్లలో వెల్కమ్ బోర్డులు, సిమెంట్ బెంచ్ లు, మానసిక వికలాంగులకు అవసరమైన సామాగ్రి,చర్మకారులకు ( చెప్పులు కుట్టే వారికి) అవసరమైన వస్తు సామగ్రి, గొడుగుల పంపిణీ, పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కాలర్షిప్లు, ఉచిత మెడికల్ క్యాంపు లు, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులకు, రైతు సోదరులకు సహాయం, సత్కారం, శాశ్వత విద్యానిధి ఏర్పాటు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా తొలి గవర్నర్ గా 2004 లో పదవి చేపట్టినప్పటి నుండి క్లబ్బులను, సేవలను విస్తరింప చేయడానికి అందర్నీ ప్రోత్సహిస్తున్న హజరత్తయ్య గుప్తా ని ఘనంగా సత్కరించారు. వైస్ గవర్నర్ మాజేటి హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేవల పరిశీలకులు గా వచ్చిన అంతర్జాతీయ నాయకులు దర్శి శ్రీనివాస రావు, మదుపల్లి భాస్కర్, కొత్తమాసు విశ్వనాథం, కె. సుజాత లక్ష్మి, విజయలక్ష్మి వారు పరిశీలించిన కార్యక్రమాలను సమీక్షించి కొన్ని ఉత్తమ సేవలందించిన క్లబ్బుల పేర్లు తెలుపగా, సేవా సారథ్యం వహించిన రీజియన్ ఛైర్పర్సన్ లు మానస, సురేష్, కేశవ,కల్పన, శిరీషలను అభినందించి, వారికి క్లబ్ నాయకులకు ప్రోత్సాహకాలను అందజేశారు. సభలో జిల్లా గవర్నర్ సాయి సునీత, మాజీ గవర్నర్ లు ఆదిశేషు, దుర్గాప్రసాద్, సత్యకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.